



# విజయభాను







విశాఖపట్నం, గురువారం 02-05-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 201 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### ఫోని నేపథ్యంలో

# తస్మాత్ జాగ్రత్త



- ముందస్తు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండండి
- ప్రభావిత మండల ప్రజల పునరావాస కేంద్రాలకు తరలింపు
- నిత్యావసరాలు, మందులు, త్రాగునీరు అందుబాటులో ఉండాలి
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష
- మండలాధికారులకు కలక్టర్ ఆదేశం

విశాఖపట్నం: బంగాళాఖాతంలో ఏర్పడిన ఫోని తుఫాన్‌కు సంబంధించి తీర ప్రాంత మండలాలలో ముందస్తు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాల్సిందిగా జిల్లా కలెక్టర్ కె.భాస్కర్ మండలాధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం తుఫాన్ ప్రభాంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. విశాఖ జిల్లాకు సంబంధించి భీమిలి, అచ్చుతాపురం, పరవాడ, పెదగంట్యాడ, గాజువాక, విశాఖ రూరల్, అర్బన్ మండలాలలో తుఫాన్ ప్రభావిత 65 గ్రామాలు, వార్డులను గుర్తించడం జరిగిందని కాబట్టి ఆయా ప్రాంతాలలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారు. ఆయా మండలాలతో పాటు మిగిలిన మండలాలల అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, మండల తాహశీల్దార్, పంచాయితీరాజ్, రోడ్లు భవనాలు, ఇరిగేషన్, విద్యుత్ తదితర మండలాధికారులందరూ 24/7 ప్రధాన కేంద్రాల్లో అందుబాటులో ఉండాల్సిందిగా ఆదేశించారు. తుఫాన్ ప్రభావాన్ని బట్టి అవసరం మేరకు పునరావాస కేంద్రాలను పెంచడం జరుగుతుందన్నారు. తరువాయి 2లో..

### మరింత బలపడనున్న ఫాని!
### నేడు, రేపు భారీ నుంచి అతిభారీ వర్షాలు
### 3న తీరం దాటే అవకాశం



విశాఖ సిటీ: బంగాళాఖాతంలో గంటగంటకూ బలపడుతున్న ఫొని తీవ్ర పెనుతుపానుగా రూపాంతరం చెందింది. క్రమంగా పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ తరువాయి 2లో..

### మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్

## జస్టిస్ సుభాషణ్‌రెడ్డి కన్నుమూత

### రాజకీయ, న్యాయ ప్రముఖుల సంతాపం



హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ తొలి మానవహక్కుల కమిషన్ ఛైర్మన్‌గా వ్యవహరించిన జస్టిస్ సుభాషణ్‌రెడ్డి (76) అనారోగ్యంతో కన్నుమూశారు. నెల రోజులుగా తరువాయి 2లో..

## తెలంగాణ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం

హైదరాబాద్: ఇంటర్ ఫలితాల్లో నెలకొన్న తీవ్ర గందరగోళం నేపథ్యంలో రీవెరిఫికేషన్ ఫలితాల బాధ్యతపై తెలంగాణ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. గ్లోబరీనా సంస్థపై ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఆ సంస్థతో పాటు మరో సంస్థకు ఫలితాల వెల్లడి బాధ్యత అప్పగించాలని నిర్ణయించింది. మరో ఏజెన్సీ ఎంపిక బాధ్యత తెలంగాణ స్టేట్ టెక్నాలజీ సర్వీసెస్ (టీఎస్‌టీఎస్)కు అప్పగించింది. త్రిసభ్య తరువాయి 2లో..

## తుపానులొస్తుంటే సమీక్షలు చేయొద్దా!?




అమరావతి: దేశ ప్రధానికి ఒక రూలు.. సీఎంలకు ఒక రూలా? అని సీఎం చంద్రబాబు ఈసీని ప్రశ్నించారు. తుపాన్‌లు వచ్చినా ముఖ్యమంత్రులు సమీక్షలు చేయొద్దా? అని నిలదీశారు. అదే ప్రధాని అయితే ఏదైనా మాట్లాడొచ్చా.. రాజకీయాలు చేయొచ్చా? అని ప్రశ్నించారు. ప్రధానికి ఏ కోడ్ అడ్డురాదా? అంటూ ఈసీ తీరును ప్రశ్నించారు. ఈ మేరకు అమరావతిలో బుధవారం మీడియాతో మాట్లాడారు. పలు రాష్ట్రాల్లో ఈవీఎంల మొరాయింపు, విపక్షాలపై ప్రధాని మోదీ చేస్తున్న తరువాయి 2లో..






# ఐఈడీ భారీ పేలుడు

- 16 మంది భద్రతా సిబ్బంది మృతి
- గడ్చిరోలిలో మావోయిస్టుల ఘాతుకం
- కొనసాగుతున్న ఎన్‌కౌంటర్



గడ్చిరోలి: మహారాష్ట్రలోని గడ్చిరోలిలో గంటల వ్యవధిలోనే నక్సల్స్ మరో ఘాతుకానికి పాల్పడ్డారు. దాదాపూర్‌లో 36 వాహనాలకు మావోయిస్టులు నిప్పు పెట్టిన విషయం తెలిసిందే. తాజాగా బుధవారం మధ్యాహ్నం ఓ పోలీస్ వాహనంపై ఐఈడీ దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో 16 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో 15 మంది భద్రతాసిబ్బంది కాగా.. వాహన డ్రైవర్ కూడా మృతిచెందారు.

దాదాపూర్‌లో దగ్ధమైన వాహనాలను పరిశీలించేందుకు వెళ్తున్న క్విక్ రెస్పాన్స్ బృందంపై మావోయిస్టులు బాంబు దాడిచేశారు. కుర్‌కెదాలోని లెంధరీ నల్లా దగ్గరకు రాగానే భద్రతాసిబ్బంది ఉన్న ఓ వాహనాన్ని శక్తిమంతమైన ఐఈడీ బాంబుతో పేల్చారు. ఈ ఘటనలో 16 మంది అక్కడికక్కడే మృతిచెందారు. పేలుడు తీవ్రతకు వాహనం తునాతునకలైంది. ఘటన అనంతరం నక్సల్ అక్కడి నుంచి పారిపోయేందుకు ప్రయత్నించగా.. పోలీసులు వారిపై కాల్పులు జరిపారు. ప్రస్తుతం ఘటనాస్థలంలో ఎన్‌కౌంటర్ కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. దీనిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మంగళవారం రాత్రి పురాందా- మాలేగావ్- యెర్కడ్ జాతీయ రహదారి నిర్మాణ పనుల కోసం వినియోగిస్తున్న 36 వాహనాలకు నక్సల్స్ నిప్పుపెట్టారు. ఈ నిర్మాణ పనులను అమర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ అనే సంస్థ చేస్తోంది. ఈ కంపెనీకి దాదాపూర్‌లో దాదర్ ప్లాంట్ ఉంది. రోడ్డు నిర్మాణం కోసం వినియోగిస్తున్న వాహనాలను ఈ ప్లాంట్‌లోనే నిలిపి ఉంచారు. ఈ ప్లాంట్‌లోకి మావోయిస్టులు చొరబడి వాహనాలకు నిప్పు పెట్టారు. ఈ ఘటనలో రూ. 10కోట్ల మేర ఆస్తి నష్టం వాటిలినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. రాష్ట్రంలో నేడు మహారాష్ట్ర దినోత్సవం జరుపుకుంటున్నారు. ఈ సమయంలో మావోయిస్టులు ఇలాంటి దాడులకు పాల్పడటం గమనార్హం.

## ఒడిశాలో ఎన్నికల కోడ్ ఎత్తివేత

- 11 తీర ప్రాంత జిల్లాల్లో అమలు
- స్క్రీనింగ్ కమిటీ సిఫారసులు
- సహాయక చర్యలకు కోడ్ అడ్డంకికారాదు
- పారాదీప్ సమీపంలో తీరందాటే అవకాశం
- ప్రధాన ఎన్నికల కమిషనర్ సునీల్ అరోడా

భువనేశ్వర్: ఒడిశాలోని ఫొని ప్రభావిత ప్రాంతాల్లో ఎన్నికల కోడ్ ఎత్తివేతకు ఎన్నికల సంఘం ఆమోదం తెలిపింది.

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మొత్తం 11 తీర ప్రాంత జిల్లాల్లో నియమావళిని ఎత్తివేశారు. అందులో పూరీ, కేంద్రపడ, భద్రక్, బాలాసోర్, మయూర్‌బంజ్, గజపతి, గంజాం, ఖుర్ధా, కటక్, జాజ్‌పూర్ జిల్లాలు ఉన్నాయి. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రత్యేక స్క్రీనింగ్ కమిటీ పరిస్థితులను సమీక్షించి చేసిన సిఫార్సుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు.

అంతకు ముందు ఎన్నికలు ముగిసిన వెంటనే దిల్లీకి బయలుదేరిన ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్ ప్రధాన ఎన్నికల కమిషనర్ సునీల్ అరోడాను కలిసి ఫొని ప్రభావంపై చర్చించారు. తీవ్ర ప్రమాద హెచ్చరికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ ఎత్తివేయాలని కోరారు. ఈ మేరకు ఆయన ఎన్నికల సంఘానికి ఓ లేఖ అందజేశారు. సహాయక చర్యలకు కోడ్ అడ్డంకిగా మారరాదనే ఉద్దేశంతోనే ఈ విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అలాగే మే 19కి వాయిదా పడ్డ పాట్‌కుర అసెంబ్లీ నియోజవర్గ ఎన్నికను కూడా వాయిదా వేయాలని ఆయన కోరారు. ప్రస్తుతం పూరీకి 710కి.మీ దూరంలో కేంద్రీకృతమైన ఈ తుపాను.. మే 3న మధ్యాహ్నం పారాదీప్‌కు సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. నాలుగో విడతతో ఒడిశాలో ఎన్నికల పోలింగ్ ముగిసింది.






వైఎస్ఆర్‌సీపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి డాక్టర్ సత్యవతి ప్రముఖ వైద్యులు వైసీపీ నాయకులు డాక్టర్ విష్ణుమూర్తి మేడే సందర్భంగా కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు ఎల్లవేళల వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అండగా ఉంటుందని వారు అన్నారు.

# జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం




భీమునిపట్నం : తగరపువలస మరియు భీమిలి మండలం ఆత్మీయ సమావేశం భీమిలీ జనసేన అసెంబ్లీ అభ్యర్థి పంచకర్ల సందీప్ భీమిలీలో గల తమ నివాస గృహంలో నిర్వహించారు. ఈ సమావేశంలో సుమారు 350 పైగా జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాలకు సిద్ధాం తాలకు అను గుణంగా జీరో పాలిటిక్స్ విధానాన్ని ఆహ్వానిస్తూ జనసైనికులు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ నాగ సందీప్ పంచకర్ల మాట్లాడుతూ ఎన్నికల్లో పని చేసినటు వంటి వీర మహిళలకు కార్య కర్తలకు జనసైని కులకు ధన్య వాదములు తెలుపుతూ గెలుపు ఓట ములుతో సంబంధం లేకుండా మీలో ఒకడి నై జనసేన పార్టీ సిద్ధాం తాలని భావజాలాన్ని ఆశయాలను ముందుకు తీసుకువెళ్తానని జనసైను కులతో కలిసి పనిచేస్తానని పేర్కొ న్నారు. ఈ కార్య క్రమంలో సి.ఐ.టి.యు నాయ కులు మూర్తి జనసేన నాయకులు కాశీ రావు, నాయుడు, వీర మహిళలు దేవి ద్రాక్షాయని, లీలావతి, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ విస్తరణ అధికారి కుమార్ పదవీ విరమణ



భీమునిపట్నం : భీమిలి మండల ప్రజా పరిషత్ కార్యాలయం విస్తరణాదికారి ఆర్.వి. ఎల్.ఎన్.వి. కుమార్ పదవీ విరమణ సందర్భంగా కుమార్ దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా భీమిలి ఎం.పి.పి.యరబాల.క్రిష్ణవేణి మాట్లాడుతూ పదవీ లో వుంటూ ఎన్నో సేవలు చేసారని చెప్పారు. అలాగే ఏ పని చేయాలన్నా ఆయన ముంధు వుండి చేసే వారని తెలిపారు. విస్తరణాదికారి కుమార్ మాట్లాడుతూ భీమిలిలో నాకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఎంతో సరదాగా వుండి సహాయం చేసారని వారి అందరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలుపారు.ఈ కార్యక్రమం లో పాత భీమిలి ఎం.డివో హరిప్రసాద్, ప్రస్తుత మండలాబివృద్ధి అధికారి లవరాజు,జెడ్పీటీసీ ఎస్. అప్పారావు,డి.ఎల్ డి చైర్మన్ గాడు వెంకట ప్పడు, భీమిలి మండల టిడిపి అధ్యక్షులు డి.ఏ.ఎన్ రాజు, టి డిపి నాయుకులు యరబాల. అనీల్ ప్రసాద్, ఎంపిటిసిలు సర్పంచ్ అధి కారులు పాల్గొన్నారు.

# రోబోటిక్ యానిమల్స్ ఎగ్జిబిషన్ ప్రారంభం



కాకినాడ : కాకినాడ నగర ప్రజల వేసవి వినోదం కొరకు రోబోటిక్ యానిమల్స్ ఎగ్జిబిషన్ బుధవారం ప్రారం భమయ్యింది. స్థానిక ఆనందభారతి గ్రౌండ్ నందు ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను ప్రముఖ సంఘ సేవకులు సోము దుర్గాప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు సోముదుర్గా ప్రసాద్, కార్పొరేట్ రోకళ్ళ సత్యనారాయణ ప్రారం భించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో ఇటువంటి ప్రదర్శనలు ప్రజలకు అహ్లాదానిస్తాయని, విద్యార్ధులకు జంతు నమూనాలు విజ్ఞానాన్ని కలిగిస్తాయన్నారు.ప్రజలు ఈ ప్రదర్శనను తిలకించాలని కోరారు. ఎగ్జిబిషన్ నిర్వాహకులు డి.శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో రడీమేడ్ వస్త్రాలు కాటన్ చీరలు,చేనేత వస్త్రాలు,వస్తువులు, వివిధ రకాల స్టాల్స్ మహిళలకొరకు ప్రత్యేకంగా జ్యూయలరీ లేడీ గార్మెట్, తిను బండారాలు, చిన్నపిల్లలన ఆట వస్తువులు అందుబాటులో ఉంన్నాయన్నారు.

సుమారు40 రోజుల పాటుసాయంత్రం 4-30ని॥7 నుండి రాత్రి 10 గం॥ల వరకు నిర్వహించ బడుతుందని ప్రజలు ఆదరించాలని ఆయన కోరారు.

# మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

భీమునిపట్నం : తగరపువలసలో అడ్వకేట్ కె.ఎస్.ఎం సుధాకర్ పుట్టినరోజు సందర్భంగా తగరపువలస జంక్షన్ లో మజ్జిగ చలివేంద్రంను ఏర్పాటు చేశారు. ఎవరైనా పుట్టినరోజు సందర్భంగా ఈవిధంగా వారు ఏర్పాటు చేస్తే ఎటువంటి సహాయం చేసినా మేము వారికి సేవ చేయడానికి ముందు ఉంటామనీ వుయ్ కేర్ యు సంస్థ ఇన్ ఛార్జ్ వెంపాడ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్థానిక అడ్వకేట్ సుధాకర్ తమ స్వంత ఖర్చులతో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు ఈ మజ్జిగ చలివేంద్రం ను ట్రాఫిక్ ఎస్.ఐ తారకేశ్వర్రావు ప్రారంభించారు. ఈ మజ్జిగ చలివేంద్రం నకు ఎంతోమంది తమ దాహార్తి ని తీర్చుకోవడానికి వచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వుయ్ కేర్ యు సంస్థ ఇన్ చార్జ్ వెంపాడ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు తమ వంతు సహాయం చేసారు. మజ్జిగ ను ఏర్పాటు చేసిన సుధాకర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రాంబాబు, దేవ,సుశీల్ రావు, మేరి, అవినాష్, సూరి, భాను తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ యూనివర్సిటీ రద్దు

## - వచ్చేనెలలో నిర్వహించాలని నిర్ణయం
## - రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్



ఆంధ్రా యూనివర్శిటీ : ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రతీనెల మొదటి శుక్రవారం నిర్వహించే డయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్ తెలిపారు. ఈ నెల నిర్వహించాల్సిన డయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమం రద్దు చేశామని, జూన్ నెల మొదటి శుక్రవారం తిరిగి డయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహించడం జరుగుతుందన్నారు.

# సింహచలంలో ఘనంగా 'మే'డే



సింహాచలం : 72 వ వార్డు పరిధి సింహచలంలో ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మేడే ఉత్సవాలు సీఐటియూ నాయకులు భవన నిర్మాణకార్మికులు పాల్గొని మే డే ఘణంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మెయిన్రోడ్డులో ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు ప్రపంచ కార్మికులారా ఏకంకండి అంటూ కార్మికుల ఐక్యత వర్థిల్లాలి అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో సిటు నాయకులు ముద్దాడ వర్రపసాద్ ప్రజా రైతుసమైక్య సంక్షేమ సంఘం నాయకుడు కృష్ణంరాజు తదితర నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం కేజిబివిలో ప్రవేశానికి
# ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం

నర్సీపట్నం : నర్సీపట్నం మండలం వేములపూడి కస్తూర్భా గాంధీ బాలికా విద్యాలయంలో 2019-20 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రత్యేకాధికారి కె.భవానీ తెలిపారు. బుధవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. https: admission. kamkanakdurga.comద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకునేటప్పుడు తల్లిదండ్రుల ఆధార్ కార్డు, విద్యార్ధి ఆధార్, రేషన్ కార్డు, కులధృవీకరణ పత్రం, అనాధ అయితే వాటికి సంబంధించి జెరాక్స్ పత్రాలు, స్టడీ సర్టిఫికేట్స్ విద్యార్ధి యొక్క ఫొటో తదితర వివరాలను తీసుకొనివెళ్లాలన్నారు.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న తర్వాత అప్లికేషన్ ప్రింట్ కాఫీతో పాటు యొత్తం జెరాక్స్ కాఫీలు నర్సీపట్నం మండలం వేములపూడి నందు ఉన్న కేజిబివి పాఠశాలో అందజేయాలన్నారు. ఏ మండలంకు చెందన వారు ఆ మండలంలో మాత్రమే దరఖాస్తు చేసుకోవా లన్నారు. 6వ తరగతి మొత్తం 40 ఖాళీలు ఉన్నాయన్నారు. 7, 8 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లకు మాత్రమే అప్లికేషన్లు ఆన్‌లైన్‌లో స్వీకరిస్తారన్నారు. దరఖాస్తు చేసుకొనుటకు మే 31వరకు చివరి తేదీ అన్నారు. అడ్మిషన్ల పరంగా ఏమైనా సందేహాలు ఉంటే 8247269361, 9494664478 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# ఘనంగా పివిజి.రాజు జయంతి వేడుకలు



భీమునిపట్నం : విజయనగర సామ్రాజ్య చివర పట్టాభిషేకూడడైన పూసపాటి విజయ రామ గజపతి రాజు 95వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో రాష్ట్ర జానపద కళలు అధ్యక్షులు గాడు అప్పల నాయుడు మరియు తెలుగుదేశం పార్టీ భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా. నూకరాజు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముందుగా భీమిలి పాత బస్టాండ్ వద్ద ఉన్న స్వర్గీయ డా.పి.వి.జి. రాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళర్పించారు. ఈ కార్యక్రమం హింది ప్రేమీ మండలి అధ్యక్షులు కె.ఎస్ ఆర్. కృష్ణారావు ఆద్వర్యంలో నిర్వహించారు. డా.పి.వి.జి.రాజు జీవిత చరిత్రమీద పై నిర్వహించిన వ్యాస రచన పోటీల విజేతలకు రాష్ట్ర జానపదకళల అధ్యక్షులు గాడు అప్పలనాయుడు మరియు తెలుగుదేశం పార్టీ భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు లు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ డా.పి. వి.జి.రాజు 1924 మే 1వ తారీకున విజయ నగర సామ్రాజ్యశీ లో జన్మించారని, విశాఖపట్నం, మద్రాస్ మరియు కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో విద్యాభ్యాసం చేసారని. వీరికి ఉండే వేల ఎకరాల స్థలం ని ప్రజా సేవ కోసం ధారాదత్తశీ చేసారని చెప్పారు . మాన్సాస్ సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని. భీమిలిలో డైట్ , డిగ్రీ కళాశాల మరియు పాలిటెక్నిక్ కళాశాలను నిర్మించారని, భీమిలి నుండి 1952 వ సంవత్సరంలో శాసన సభ్యులు గా, ఆంధ్ర విశ్వ విద్యాలయం కి ఉప ఛాన్సలర్ గా పనిచేశారని తెలిపారు. వీటికి ఆయన వారసులు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజానికి ఆదర్శంగా ఉన్నారని అన్నారు. ఈ సంధర్భంగా గాడు అప్పలనాయుడు మరియు స్థానిక పండిట్ నెహ్రు పాఠశాల హెచ్ ఎం సంఘం దొరబాబు ప్రసంగించారు. ఈ కార్యక్రమములో తెలుగు దేశం పార్టీ నాయకులు జనరల్ సెక్రెటరీ గొలగానీ నరేంద్ర కుమార్ గాడు సన్యాసి నాయుడు, కాసరపు నాగరాజు , ఎం. సంజీవ కుమార్, గిడుతూరి. శ్రీనివాసరావు, కాసరపు పెద ఎల్లాజి, జి.పోలిరాజు,అప్పికొండ.నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ సుభాషణ్‌రెడ్డి కన్నుమూత

హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలోని ఆయన ఏఐజీ ఆస్పత్రిలో కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతూ బుధవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆయన భౌతికకాయాన్ని అవంతినగర్‌లోని నివాసానికి తరలించారు. బుధవారం సాయంత్రం మహాప్రస్థానంలో ఆయన అంత్యక్రియలు జరగనున్నాయి. ఆయన మృతిపట్ల పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు సంతాపం తెలిపారు. జస్టిస్ సుభాషణ్ రెడ్డికి ముగ్గురు కుమారులు. వీరిలో ఇద్దరు న్యాయవాద వృత్తిలో, మరొకరు ఇంజనీరుగా స్థిరపడ్డారు. హైదరాబాద్‌లో జన్మించిన సుభాషణ్‌రెడ్డి ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు. అనంతరం మద్రాస్ హైకోర్టు, కేరళ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగానూ వ్యవహరించారు.

జగన్ పరామర్శ

అనారోగ్యంతో మరణించిన హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుభాషణ్ రెడ్డి భౌతికకాయానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులు అర్పించారు. బషీర్‌బాగ్‌లోని అవంతినగర్‌లో జస్టిస్ సుభాషణ్ రెడ్డి నివాసంలోకి బుధవారం వెళ్లారు. ఈ సందర్భంగా నివాళులు అర్పించి, కుటుంబసభ్యులను పరామర్శించారు.

## *మరింత బలపడనున్న ఫొని!*

తీరం వైపు పయనిస్తోంది. గడిచిన ఆరు గంటలుగా ఏడు కి.మీల వేగంతో కదులుతోంది. ఒడిశాలోని పూరీకి 660 కి.మీల దూరంలో.. విశాఖకు 400 కి.మీల దూరంలో తుపాను కేంద్రీకృతమై ఉన్నట్టు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. తుపాను మరింత బలోపేతమయ్యే సూచనలు కనబడుతున్నట్టు చెబుతున్నారు. మే 3న మధ్యాహ్నం ఒడిశాలోని గోపాల్‌పూర్ - చాంద్‌బలి మధ్య తీరం దాటే అవకాశం ఉన్నట్టు తెలిపారు. తీరం దాటే సమయంలో గరిష్ఠంగా 185 కి.మీల వేగంతో ప్రచండ గాలులు వీచే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

శ్రీకాకుళం జిల్లాపైనే అధిక ప్రభావం!

తుపాను ప్రభావంతో శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో నేడు, రేపు భారీ నుంచి అతిభారీ వర్షాలు పడొచ్చని అధికారులు హెచ్చరిస్తున్నారు. శ్రీకాకుళం జిల్లాపై ఎక్కువ ప్రభావం ఉంటుందని అంచనా. విశాఖ జిల్లాలోనూ ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని విపత్తు నిర్వహణ శాఖ, ఆర్టీజీఎస్ వర్గాలు తెలిపాయి. తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఎక్కడికక్కడ ప్రత్యేక అధికారులను నియమించారు. మత్స్యకారులెవరూ వేటకు వెళ్లొద్దని ఆదేశించారు. గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడంతోపాటు తీర ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలను సిద్ధంచేశారు.

ఉత్తరాంధ్రలో మారిన వాతావరణం..

ఫొని తుపాను నేపథ్యంలో ఉత్తరాంధ్ర జిల్లాల్లో వాతావరణ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. విశాఖ, శ్రీకాకుళం నగరాలతో పాటు ఉత్తరాంధ్రలోని గ్రామీణ ప్రాంతాల్లో కొన్ని చోట్ల ఆకాశం మేఘావృతమై ఉంది. అక్కడక్కడా చిరుజల్లులు కూడా పడుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ నివాస్ అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా తుపాను ప్రభావం ఉండనున్న మండలాల పరిధిలో నేటి నుంచే 48 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని 11 మండలాల్లో 237 తుపాను ప్రభావిత గ్రామాలను జిల్లా యంత్రాంగం ముందస్తుగా గుర్తించింది. రేపు మధ్యాహ్నం నుంచి ఫొని తుపాను ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. గురు, శుక్రవారాల్లో జిల్లాలో వర్షపాతం ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున వంశధార నదీతీరంలో 117 గ్రామాలు, నాగావళి నదీతీరంలో 107 గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. విద్యుత్ స్తంభాలు నేలకొరిగితే వెంటనే పునరుద్ధరణ చేపట్టేందుకు వీలుగా 6వేల స్తంభాలను సిద్ధం చేశారు. సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, డీడీఆర్ఎఫ్ బృందాలతో పాటు 32 బోట్ టీమ్‌లను సిద్ధంగా ఉంచారు.

తుపాను ప్రభావంపై సీఎస్ వీడియో కాన్ఫరెన్స్

తుపాను ప్రభావంపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రమణ్యం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యానవన, విద్యుత్, అగ్నిమాపక, వైద్య, జలవనరులు, గ్రామీణ నీటి సరఫరా తదితర శాఖల అధికారులు సమన్వయంతో అన్ని రకాల చర్యలు చేపట్టాలని సూచించారు. శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి, నరసన్నపేట నియోజకవర్గాల పరిధిలో పర్యవేక్షక అధికారులుగా ఐఏఎస్‌లను నియమించాలని జిల్లా కలెక్టర్ నివాస్ సీఎస్‌ను కోరారు.

# ఫొని నేపథ్యంలో తస్మాత్ జాగ్రత్త

ముందుగా ఆయా కేంద్రాలను పరిశీలించి మౌలిక వసతుల అనగా విద్యుత్ , డీజిల్‌తో పాటు జనరేటర్లు, త్రాగునీరు, టాయిలెట్స్‌తోపాటు నిత్యావసరాలు, గ్యాస్, వంటమనుషులను అందుబాటులో ఉంచేవిధంగా చూడాలన్నారు. 2వతేది గురువారం మధ్యాహ్నంనుండి 48 గంటలు తుఫాన్ తీవ్రత ఉంటుందని భారీ వర్షాలతోపాటు తీరం వెంబడి గంటకు 50 కిమీ నుండి 80 కిమీ వేగం తో ఈదురు గాలులు వీచే అవకాశం, 3 సె.మీ నుండి 10 సె.మీ భారీ వర్షాలు పడనున్నందున ప్రజలందరినీ అప్రమత్తం చేయాలన్నారు. పాడుబడిన మరియు కచ్చాఇళ్లలో నివశించే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. జివియంసి, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు త్రాగునీటి సమస్యలేకుండా పిడబ్ల్యూడీ, సీపీడబ్ల్యూ స్కీములకు సంబందించి ట్యాంకులన్నింటిని నీటినిల్వతో ఉంచాలన్నారు. అక్కడకూడా జనరేటర్లను అందుబాటులో ఉంచాలన్నారు. తుఫాన్ ప్రభావిత మండలాలన్నింటికి ప్రత్యేకాధికారులను నియమించడం జరిగిందన్నారు. పునరావాస కేంద్రాలవద్ద పోలీస్ శాఖ నుండి కాని స్టేబుల్, హోం గార్డులను వైర్ లెస్ సెట్ తో అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. ఈ దురు గాలులకు చెట్లు , కరెంటు స్తంభాలు రోడ్లకు అడ్డంగా పడినపుడు వాటిని క్లియర్ చేయడానికి జెసిబిలు, ప్రొక్లైనర్లు, క్రేన్‌లను అందుబాటులో ఉంచాలన్నారు. ట్రాన్స్ సిబ్బంది విద్యుత్ స్తంభాలు, అవసరమైన ఎక్విప్ మెంటుతో సంబందిత సిబ్బంది యొక్క పేర్లు, పోన్ నెంబర్లను కంట్రోల్ రూంకు అందజేయాలన్నారు. తీవ్రతుఫాన్‌కు విద్యుత్ అంతరాయం కలుగుతుంది కాబట్టి సెల్ టవర్ల ఆపరేటర్లు మొబైల్ ఫోన్ కనెక్టివిటీకి అందుబాటులో ఉండే విధంగా ముందు చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు సిబ్బంది తమ మొబైల్ ఫోన్లకు పవర్ బ్యాంకులను సమకూర్చుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ జి.సృజన, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం

కమిటీ సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి అశోక్ తెలిపారు.

# తుపానులొస్తుంటే సమీక్షలు చేయొద్దా!?

వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఏపీలో మాదిరిగానే ఎన్నికలు జరిగిన అన్ని రాష్ట్రాల్లో ఈవీఎంలు మొరాయించాయి. పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లోనూ ఇలాంటి పరిస్థితే ఎదురైంది. ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని తగ్గించడం కోసమే బెంగాల్‌లో ఏడు దశల్లో ఎన్నికలు పెట్టారు. ఈవీఎంలపై ఎప్పట్నుంచో పోరాడుతూనే ఉన్నాం. మా పోరాట ఫలితమే వీవీప్యాట్‌లు తీసుకొచ్చారు. 2019కి వంద శాతం వీవీప్యాట్‌లు వచ్చాయి. చాలా దేశాలు పేపర్ బ్యాలెట్‌లోనే ఎన్నికలు నిర్వహిస్తున్నాయి. యూపీలో సమాజ్‌వాదీ పార్టీకి వేస్తే కమలం గుర్తుకు ఓట్లు పడ్డాయి. మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లోనూ ఇలాంటి ఘటనలే చోటుచేసుకున్నాయి. ఒక్క ఆంధ్రప్రదేశ్ గురించి మాత్రమే నేను మాట్లడడం లేదు. దేశవ్యాప్తంగా పారదర్శకత కోసమే వీవీప్యాట్‌లు వినియోగించాలని కోరుతున్నాం అని చంద్రబాబు అన్నారు.

తప్పులు ఎత్తి చూపితే కేసులా..?

ఈవీఎంల సాంకేతిక దృఢత్వంపై బీబీసీ కూడా అనుమానం వ్యక్తంచేసింది. తెలంగాణలో పోల్ అయిన ఓట్లకు లెక్కించిన ఓట్లకు తేడా వచ్చింది. ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల్లో ఈవీఎంలలో సాంకేతిక ఇబ్బందులు తలెత్తాయి. అందుకే మళ్లీ బ్యాలెట్ విధానాన్ని అమలు చేస్తున్నాయి. అనుమానాలున్నాయనే 50 శాతం వీవీప్యాట్‌లు లెక్కించాలని కోరుతున్నాం. ఎన్నికల సంఘం చెబుతున్న విధానంలో ఎక్కడా విశ్లేషణాత్మక ధోరణి అవలంబించట్లేదు. ఈసీ చేసే తప్పులు గురించి మాట్లాడితే కేసులు పెడతారా? వీవీప్యాట్‌ల లెక్కింపు విషయంలో ఈసీ వాదన అసంబద్ధంగా ఉంది. వీవీప్యాట్ స్లిప్పుల లెక్కింపు అంశంపై మరోమారు కోర్టుకు వెళతాం అని చంద్రబాబు స్పష్టంచేశారు.

మోదీ డ్రెస్సులపై సెటైర్

మోదీ ఫ్రస్టేషన్ పతాక స్థాయికి చేరింది. ఈ నెల 23న ఫలితం ఎలా ఉండబోతోందో ఇప్పుడే అర్థమైనట్లు ఉంది. అందుకే విపక్షాల ఉనికిని కూడా మోదీ సహించలేకపోతున్నారు. ప్రతిపక్షాలను చూసి ఓర్వలేకపోతున్నారు. ప్రతిపక్షాలు కొత్త దుస్తులు కొనుక్కుంటున్నారని మాట్లాడుతున్నారు. ఏదీ తోచక అలా మాట్లాడుతున్నారు. ఆయనే గంటకో డ్రెస్ మార్చి ఆర్భాటంగా రాజకీయాలు చేస్తున్నారు. బ్రేక్‌ఫాస్ట్‌కో డ్రెస్సు.. లంచ్‌కి మరో డ్రెస్సు.. మధ్యాహ్నం ఇంకో డ్రెస్సు. మోదీ చెప్పిన మార్పు డ్రెస్సులు మార్చడంలోనే కనిపిస్తోంది అని చంద్రబాబు ఎద్దేవా చేశారు. విపక్షాల ప్రధాని అభ్యర్థి ఎవరని మోదీ అడుగుతున్నారు. మా విధానంపై మాకు క్లారిటీ ఉంది. ఎన్నికలు పూర్తికాగానే కూర్చుంటాం. తదుపరి వ్యూహాలను ఖరారు చేసుకుంటాం అని చంద్రబాబు వివరించారు.

# నగరంలో ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు

డాబాగార్డెన్స్: నగరంలో బుధవారం కార్మిక దినోత్సవ వేడుకలు పలు సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాంనగర్లోని జీవీఎంసీ కార్యాలయం ఎదురుగా శ్రీ దుర్గా దేవి ఆటో స్టాండ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మే డే వేడుకల్లో భాగంగా జండా వందనం, కేక్ కటింగ్ చేశారు. అనంతరం స్వీట్లు, మజ్జిగ, ఫలహారాలను ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు దుర్గారావు, తుంపాల వెంకటేష్, క ృష్ణ ,బుజ్జి ,దేవుడు తదితరులు పాల్గొన్నారు.

***ఈస్ట్ కోస్ట్ రైల్వే స్వామికి యూనియన్ కార్యాలయంలో..***

యూనియన్ విశాఖ డివిజనల్ కోఆర్డినేటర్, జోనల్ ప్రెసిడెంట్ బి. దామోదర రావు జెండావందనం అనంతరం మాట్లాడుతూ కార్మికుల అంతా ఏకతాటిపై నడవాలని పిలుపునిచ్చారు. ఎందరో మహానుభావుల త్యాగఫలం నేడు మేడే దినోత్సవం అన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో రైల్వే కార్మికుల ప్రయోజనాలకై ఎన్నో పోరాటాలు సాగించి విజయం సాధించామన్నారు. కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి సత్యప్రసాద్, యూనియన్ సభ్యులు, రైల్వే ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

***ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో***

మే డే వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్మిక నేత కోట సత్తిబాబు జండా వందనం చేసి అనంతరం మాట్లాడుతూ కార్మికుల ఐకమత్యం వర్ధిల్లాలని పిలుపునిచ్చారు. కార్మికులకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. అనంతరం స్వీట్లు ,మజ్జిగ, పులిహోరలను ప్రజలకు పంచారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కె. నారాయణ రావు, శంకరరావు, గణేష్, నారాయణ, రామారావు, ఆది రాజు తదితరులు పాల్గొన్నారు.




***222 బస్ స్టాప్ ఆర్టీసీ కాంప్లెక్స్ ఆకర్స్ యూనియన్ చిల్లర వర్తక వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో***

నిర్వహించిన మే డే వేడుకల్లో మదీనా, రష్మి, సుబ్బారావు, నాయుడు, లక్ష్మి, శివ నాగేశ్వరి, హేమంత్ తదితరులు పాల్గొని జండా వందనం చేసి అనంతరం ప్రజలకు మజ్జిగ స్వీట్స్ తదితరాలు పంచిపెట్టారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు దేశానికి వెన్నుముక లాంటి వారని కొనియాడారు. దేశాభివ ృద్ధిలో కార్మికుల పాత్ర ఎంతో ఉందన్నారు.

***దొండపర్తిలోని జగన్నాథపురం వద్దగల***








# పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలి



డాబాగార్డెన్స్: పంచాయతీరాజ్ సంస్థలో పెండింగ్‌లో ఉన్న కాంట్రాక్టర్ల బిల్లులను వెంటనే విడుదల చేసి తమను ఆదుకోవాలంటూ పంచాయతీరాజ్ కాంట్రాక్టర్ల సంఘం నాయకులు ప్రసాద్, నాయుడు, శివ తదితరులు కోరారు. సుమారు పది నెలలుగా తన వర్క్స్ బిల్లులను పెండింగ్‌లో పెట్టడం మూలంగా ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. అప్పులు చేసి ఇతర కార్మికులకు డబ్బులు చెల్లించామని, ప్రస్తుతం తమ బతుకులు చాలా దయనీయంగా ఉందని, తమ బిల్లులను విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పంచాయతీరాజ్ శాఖ సీనియర్ ఇంజనీర్‌కు వినతి పత్రాన్ని అందించారు. త్వరలో కలెక్టర్‌కు ఇతర అధికారులకు, ప్రభుత్వానికి తమ సమస్యను తెలుపుతామని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తమకు రావలసిన పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని వారు కోరారు. ప్రభుత్వం ఇసుక ఉచితం అని అంటున్నా ఉచితంగా ఎక్కడా లభించడం లేదని వారు ఆవేదన చెందారు. కార్యక్రమంలో పంచాయితీరాజ్ కాంట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల్లో అక్షయపాత్ర అమలు ఆపాలి

## హెల్పర్లని ఇంటికి పంపే ప్రక్రియను విరమించుకోవాలి

## అంగన్వాడీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అప్పలరాజు




నర్సీపట్నంః అంగన్వాడీ కేంద్రాల్లో అక్షయపాత్ర ద్వారా వండిన పౌష్టికాహారం చేయడం ఆపాలని అంగన్వాడీ అసోసియేషన్(ఏఐటియుసి) జిల్లా అధ్యక్షుడు ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. బుధవారం అంగన్వాడీ కార్యకర్తలతో కలిసి తల్లులకు విషయాన్ని తెలియజేసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ జిల్లాలో నేటి నుంచి భీమిలి ప్రాజెక్టులో అక్షయపాత్ర ద్వారా అన్నం, పప్పుకూర సరఫరా చేస్తున్నారన్నారు. గుడ్లు, స్నాక్స్ అంగన్వాడీలే వండి పెట్టవలసి ఉందన్నారు. ఇప్పటి వరకూ ఉన్న పనులకు అదనంగా ఇక నుండే భోజనం తెచ్చే వ్యాన్ కొరకు వేచి ఉండటం తోడవుతుందన్నారు. మంగళవారం ట్రైల్ నిర్వహణలో 12 గంటల వరకూ భోజనం సరఫరా చేయలేకపోయారని చెప్పారు. 11.30గంటలకే పిల్లల్ని ఇంటికి పంపించాల్సి ఉందని, ఆ తర్వాత అన్నం తెస్తే ఏం చేయాలో తెలియక కార్యకర్తలు జుత్తులు పీక్కొంటున్నారన్నారు. ప్రభుత్వం, అధికారులు స్పందించకపోతే ఆందోళన ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు శోభారాణి, జి.ఆశాజ్యోతి, కార్యవర్గ సభ్యులు వరలక్ష్మి, అప్పలనర్స తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతతోనే కార్మికుల్లో వర్ధత



నర్సీపట్నంః మేడే సందర్భంగా గబ్బాడలో బుధవారం కమ్యూనిస్టు సీనియర్ నాయకులు మాకిరెడ్డి దేముడు జెండా ఎగురవేశారు. అనంతరం దేముడు మాట్లాడుతూ ప్రస్తుత పాలకవర్గాలు రైతులకు, కూలీలకు, పేద మధ్య తరగతి వర్గాలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అందరూ బాగుండేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే గ్రామీణ ప్రాంత ప్రజలకు అభివృద్ధికి మరింత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సిపిఐ సెక్రటరీ ఎం.సత్యనారాయణ, సీనియర్ నాయకులు కె.లక్ష్మి, ఎం.రాజుబాబు, అల్ల తాతీయులు, ఎం.సన్యాసినాయుడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో మేడే వేడుక



రావికమతంః ప్రపంచ కార్మికుల దినోత్సవంసందర్భంగా రావికమతం మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.

సిపిఐ మండల కార్యదర్శి జి.జోగిరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు శివలంక కొండలరావు జెండా ఎగుర వేశారు. ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ కార్మికులకు శ్రమకు తగ్గ వేతనం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు, ముఠా కార్మికులు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# రోలుగుంటలో మేడే దినోత్సవం



రోలుగుంటః సిఐటియు మండల నాయకులు ఈరెల్లి చిరంజీవి ఆధ్వర్యంలో రోలుగుంటలో బుధవారం మేడే దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రజెండాను ఎగురవేశారు. అనంతరం చిరంజీవి మాట్లాడుతూ మే 1వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా మేడే వేడుకలను కార్మికులు జరుపుకుంటారన్నారు. మేడే ఉద్యమ స్పూర్తితో సమస్యల పరిష్కారం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ, మిడ్డేమిల్, అంగన్వాడీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాగజ్యోతి, సాహితిలకు గురుబ్రహ్మ, ఆణిముత్యం రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కారాలు




రావికమతంః కొత్తకోటకు చెందిన ప్రధానోపాధ్యాయులు పివిఎం. నాగజ్యోతి మదర్ థెరిస్సా సోషల్ ఆర్గనైజేషన్ వారు గురుబ్రహ్మ రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కారం అవార్డును విశాఖ పౌర గ్రంధాలయంలో మీడియా క్లబ్ స్టేట్ చైర్మన్ సన్‌మూర్తి చేతుల మీదుగా అందవజేసినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కె.కృష్ణమూర్తి తెలిపారు. నాగజ్యోతి గత 20 సంవత్సరాలుగా ఉపాధ్యాయ రంగానికి సేవలందిస్తుండటమే కాకుండా స్థానిక వాసవీ వనిత క్లబ్ ద్వారా పలు అవార్డులు సొంతం చేసుకున్నారు.

కలగర్ల సాహితికి ఆణిముత్యం-సాహస బాలిక రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కారం అవార్డు అందజేశారు.

సాహితికి ఇప్పటికే 20 వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, పలు అవార్డులు, ఉగాది పురస్కారాలు లభించాయ. ఇప్పుడు రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కారాలు తల్లీ, కూతుళ్లు ఇద్దరికి రావడం పట్ల కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# 153 మంది పాఠశాలకు దూరం

యలమంచిలి రూరల్ః విద్యా హక్కు చట్టం ప్రకారం 6 నుంచి 14 ఏళ్ల మధ్య వయసున్న చిన్నారులంతా పాఠశాలల్లో ఉండాలి. దీని కోసం ఉచిత విద్యతో పాటు ఎన్నో కార్యక్రమాలు ప్రభుత్వం అమలు చేస్తోంది. ఇంకా బడిబయట చిన్నారులు ఎంతో మంది ఉన్నారు. బడిమానేసిన చిన్నారులను బడికి రప్పించడానికి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతోంది. దీనిపై క్షేత్ర స్థాయిలో సరైన పర్యవేక్షణ లేకపోవడంతో అధికారులు, సిబ్బందితో చిత్తుశుద్ధి లేకపోవడంతో సత్ఫలితాలు రాలేదు. దీంతో ఈ ఏడాది మన బడికి పోదాం పేరుతో సర్వశిక్షా అభియాన్ కొత్త కార్యక్రమం చేపట్టింది.

ఏప్రిల్ 22 నుంచి 30 వరకు సర్వే ముమ్మరంగా సాగింది. యలమంచిలి మండలంలో 153 మంది బాలులు బడి బయట ఉన్నట్లు ప్రభుత్వం ఇది వరకే గుర్తించింది. వీరంతా ప్రస్తుతం ఏమి చేస్తున్నారు.

ఇంకా బడి బయటే ఉంటున్నారా, ఎక్కడైనా చదువుతున్నారా, చదవకపోతే ఏమి చేస్తున్నారు. తదితర విషయాలను సిబ్బంది సేకరించారు. బడి బయట పిల్లల వివరాలు నమోదు చేయడానిక ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా వారి ఫొటోలు తీసి యాప్‌లో అప్‌లోడ్ చేశారు. పిల్లలు ఆధార్ నెంబరు నమోదు చేశారు. పిల్లల ఇంటికి వెళ్లి యాప్‌లో ఖచ్చితమైన సమాచారం సేకరించారు. అంగన్వాడీ కార్యకర్తలు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఇఓ మూర్తి మాట్లాడుతూ బడి బయట ఉన్న చిన్నారులను బడిలో చేర్చేలా సర్వే సాగిందన్నారు. చాలా వరకు యాప్‌లో నమోదు చేశామన్నార. ఇంకా ఎవరైనా వలసలు వెళ్లి వేసవి సెలవుల్లో తమ సొంత గ్రామాలకు వస్తే వారి వివరాలను కూడా సేకరించి బడిలో చేరేలా ప్రణాళికలు రూపొందించుకున్నామన్నారు.

## ఎండ తీవ్రతకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

గొలుగొండః ఎండ తీవ్రతకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇన్‌చార్జ్ ఎంపిడిఓ రవికుమార్ తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీల్లో ఎండ తీవ్రతపై సూచనలతో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం పగలు ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటంతో ప్రజలు ఉదయం 10 గంటలలోపు వ్యవసాయ పనులు, ఉపాధి పనులు ముగించుకొని ఎండలకు ఇళ్లలోనే ఉండాలని సూచించారు.

## కాకరపాడు గురుకుల విద్యార్థుల ప్రతిభ

కొయ్యూరుః జేఈఈ మెయిన్స్‌లో మండలంలో కాకరపాడు గురుకుల కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ప్రతిభ చూపారు. నాతవరం మండలం కురువాడ గ్రామానికి చెందిన వసలి శ్రీను కుమారుడు వసలి అజయ్ జేఈఈ మెయిన్స్‌లో 77.99 పాయింట్లు సాధించి 6422 ర్యాంకు సాధించాడని ప్రిన్సిపాల్ సత్యరాజులు తెలిపారు. అలాగే జికెవీధి మండలం ఏబులం గ్రామానికి చెందిన కె.బాలరాజు కుమారుడు దుర్గాప్రసాద్ 70.8 పాయింట్లతో 7225 ర్యాంకు సాధించాడు. అనంతగిరి మండలం పెదకోట గ్రామానికి చెందిన కె.కృష్ణమూర్తి కుమారుడు రమణబాబు 65.21 పాయింట్లతో 97.88 ర్యాంకు సాధించాడు. పెదబయలు మండలం బూసుపుట్టు గ్రామానికి చెందిన కె.రామలింగం కుమారుడు మహేశ్వరరావు 55.5 పాయింట్లతో 14467 ర్యాంకు దక్కించుకున్నాడు. వ్యవసాయ కూలీ కుటుంబాలకు చెందిన ఈ నలుగురు విద్యార్థులు స్థానిక గురుకుల కళాశాలలో శ్రద్ధగా చదవడంతో పాటు ఐటిడిఎ ఆధ్వర్యంలో ప్రత్యేక తర్ఫీదు పొంది కళాశాలకు మరింత గౌరవ ప్రతిష్ఠలు తీసుకువచ్చారని ప్రిన్సిపాల్ అభినందించారు. అదే విధంగా కళాశాల సిబ్బందితో పాటుగా సహాయ గిరిజన సంక్షేమశాఖాధికారి(ఏటిడబ్ల్యూఓ) శ్రీనివాసరావు, ఎంఇఓ బోడంనాయుడు కూడా విద్యార్థులను అభినందించారు.

## ఘనంగా కార్మిక దినోత్సవం

నాతవరంః నాతవరం మండలంలో బుధవారం నాతవరంలో భవన నిర్మాణ కార్మిక సంఘం, ముఠా, అంగన్‌వాడి, మీడ్డేమీల్ కార్మికులతో మేడే వేడుకలు నిర్వహించారు. అలాగే తాండవ సెంటరులో ఆటో కార్మికులతో, గునిపూడి, చమ్మచింతలో భవన నిర్మాణ కార్మిక సంఘాలు కార్మికలు సిఐటియు జెండా ఆవిష్కరణలు చేశారు.

ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ ప్రదాన కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ అనేక మంది కార్మకులు, కార్మిక నాయుకులు ప్రాణత్యాగాలు చేస్తేనే ఆ పోరాటం పలితంగా ఎనిమిది గంటలు పని దినం సాదించడం జరిగిందన్నారు. నాటి నుండి మే ఒకటిన మేడే కార్మిక పండగను ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయుకులు తెలుకలు సత్తిబాబు, కోటి, మల్లీయ్య, ముఠా కార్మిక సంఘం నాయుకులు తాతారావు, అంగన్వాడీ నాయకులు గజలక్ష్మి, సత్యవతి, మీడ్డేమీల్ పధకం కార్మిక సంఘం నాయుకులు కె. చిన్నతల్లి, సత్యకళ తాండవ సెంటరు ఆటో యూనియన్ నాయకులు అప్పలనాయుడు, గునిపూడి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయుకులు పి. నాగేశ్వరావు, పి. రాజు తదితరలు పాల్గొన్నారు.

# ఇంటర్ పూర్తి చేసిన వారికి గీతంలో ప్రత్యేక కోర్సులు

సాగర్‌నగర్ః ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు ఒక్క ఇంజనీరింగులోనే కాక ఇతరత్రా విద్యా అవకాశాలను కల్పిస్తూ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వివిధ కోర్సులను అందిస్తోంది. ఇంటర్ ఉత్తీర్ణత ప్రధాన అర్హతగా గీతం విశ్వవిద్యాలయం అందిస్తున్న కోర్సుల వివరాలను అడ్మిషన్ల డైరక్టర్ ప్రొఫెసర్ కె.నరేంద్ర ఒక ప్రకటనలో తెలియజేశారు.

***ఇంటర్ తరువాత న్యాయవిద్యా కోర్సులు:***

న్యాయవాద వృత్తిలో ప్రవేశించాలనే వారికి ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత ప్రధాన అర్హతగా గీతం స్కూల్ ఆఫ్ లా ఐదేళ్ల న్యాయ విద్యా కోర్సులలో ప్రవేశాలను కల్పిస్తోంది. ఆర్ట్స్ మరియు కామర్స్ సబ్జెక్టులతో ఇంటర్ పూర్తి చేసిన వారికి సహితం న్యాయ విద్యను అభ్యసించేందుకు అవకాశం లభిస్తోంది. ముఖ్యంగా న్యాయవాద వృత్తిని స్వీకరించాలనుకునే వారికి ఇంటర్ ప్రధాన అర్హతగా స్కూల్ ఆఫ్ లా ద్వారా ఐదేళ్ల బిబిఎ, ఎల్ఎల్బి మరియు బిఎ, ఎల్ఎల్బి కోర్సులలో 2019 సంవత్సరానికి ప్రవేశాలు కల్పిస్తున్నారు.

***ఇంటర్ తరువాత బిబిఎ, బికామ్ కోర్సులుర***

ఇంటర్ తరువాత కామర్స్ మరియు మేనేజ్‌మెంట్ కోర్సులలో ప్రవేశానికి ఆసక్తి చూపే వారి కోసం అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (బిబిఎ), బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (మేనేజ్‌మెంట్ అకౌంటింగ్), బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (బిజినెస్ అనలటిక్స్) కోర్సులకు ఐదేళ్ల ఎంబిఎ కోర్సుకు (ఇంటిగ్రేటెడ్), బికామ్ (ఆనర్స్) కోర్సుకు 2019 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు నిర్వహిస్తున్నారు.

***సివిల్ సర్వీస్ శిక్షణతో బిఏ కోర్సు:***

వీటితో పాటు సివిల్ సర్వీస్ లక్ష్యంగా ఎంచుకునే విద్యార్థులకు బిఎ సోషల్ సైన్స్ కోర్సును గీతం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ ద్వారా నిర్వహిస్తున్నారు.సివిల్ సర్వీస్ తో పాటు వివిద పోటీ పరీక్షలకు సన్నధం అయ్యే విధంగా బిఏ విద్యార్థులకు మార్గదర్శకం చేస్తున్నారు.

***బైపిసి,ఎంపిసి విద్యార్థులకు బిఎస్సీ, బిసిఎ, బిఇఎమ్ కోర్సులు:***

ఇంటర్ బైపిసి సబ్జెక్టులతో ఉత్తీర్ణత అయిన విద్యార్థులకు బ్యాచులర్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ (బిఇఎమ్), బ్యాచులర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (బిసిఎ), ఐదేళ్ల ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ, బిఎస్సీలో బయోకెమిస్ట్రి, మైక్రోబయాలజీ, బయెఇన్ఫర్మేటిక్స్, బయోటెక్నాలజీ, ఫుడ్ టెక్నాలజీ కాంబినేషన్‌లతో కోర్సులను ఆఫర్ చేస్తున్నారు. అలాగే ఎంపిసి విద్యార్థులకు మేథ్స్, పిజిక్స్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్ కాంబినేషన్‌లతో బిఎస్సీ డిగ్రీ కోర్సులను ఆఫర్ చేస్తున్నారు.

ఈ కోర్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం గీతం వెబ్‌సైట్ www.gitam.edu ను పరిశీలించాల్సిందిగా సూచించారు. ఈ కోర్సులలో ప్రవేశం పొందగోరే వారు అడ్మిషన్ల కార్యాలయాన్ని సంప్రదించవచ్చునని అడ్మిషన్ల డైరక్టర్ ప్రొఫెసర్ కె.నరేంద్ర తెలిపారు.

# ఎస్డీఐలో కార్మిక దినోత్సవ వేడుకలు

ఆరిలోవ : ఆరిలోవలోని స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ లో బుధవారం నాడు కార్మిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు ఎస్.వీ.ఆర్. నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని శిక్షణార్థులనుద్దేశించి ప్రసంగించారు.

కార్మిక దినోత్సవ విశిష్టతను, త్వరలో ఉద్యోగులుగా మారబోయే యువత కొత్త పరిసరాలలో తీసుకోవలసిన జాగ్రత్తలను విశదీకరించారు. ప్రతి ఉద్యోగి తమ హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తెరిగి సక్రమంగా విధులు నిర్వర్తించుకోవాలని సంస్థ ప్రిన్సిపాల్ నరసింహ దాసు ఉద్బోధించారు. ఆపై విద్యార్థులు మేడేపై వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి వాతావరణాన్ని ఆహ్లాద పరిచారు. మహేష్, శ్రీనివాస్, 400 మంది సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో తీసిన కొన్ని ఫోటోలను జతపరచు చున్నాము.




# ఘనంగా మేడే వేడుకలు



అనంతగిరి : మండలంలోని, ములియగుడ, బొర్ర గుహలు, డముకు, కొత్తవలస, గ్రామాలలో, సిఐటియు, ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణజరిగినది అనంతగిరి మండలకేంద్రంలో అంగన్ వాడీ కార్యకర్తలు, కళావతి, మంజుల, జెండా ఆవిష్కరించారు బొర్రా గుహలు లో గౌరిశంకర్, ములియగుడలో, పోస్టు మాస్టర్ ప్రసాద్, కొత్తవలసలో, పెంటన్న, డముకులో కొండలరావు, జెండా ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు, అనంతగిరి ఎంపిటిసి సభ్యుడు గంగరాజు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే కార్మికులు అందరూ ఐక్యంగా ఉండాలని కేం ద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను అమలు చేయడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మోస్య దేవన్న బుద్రయ్య, నాగులు, పెద్ద ఎత్తున సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సాగుపై రైతులకు అవగాహన



నర్సీపట్నం : ఖరీఫ్‌లో సాగు చేసే సాగు పట్ల నర్సీపట్నం మండల వ్యవసాయాధికారి టి.మధుసూధనరావు అవగాహన కల్పించారు. బుధవారం నర్సీపట్నం మండలం అమలాపురంలో జరిగిన గ్రామస్థాయి వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక పై జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు భూసార పరీక్షల అవశ్యకత, వ్యవసాయ యాంత్రీకరణ, ప్రకృతి వ్యవసాయం, గ్రామాల్లో అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగులు, ప్రణాళికకు రైతులందరూ సహకరించాలని కోరారు. రైతులకు విత్తనశుద్ధి చేసే విధానాన్ని ఈ సందర్భంగా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ ఉష, ఎంపిఇఒపిఒ ప్రసాద్, బి.దివ్య, రైతులు పాల్గొన్నారు.

# స్వర్గీయ పివిజీ రాజుకి నివాళులు



సింహాచలం : సింహాచలం దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త విజయనగరం రాజు స్వర్గీయ పీవీజీ రాజు జన్మదినం సందర్భంగా సింహాచలం దేవస్థానం సిబ్బంది ఆయనకు ఘణంగా నివాళులు అర్పించరు. కృష్ణాపురం గోశాలలో మరియు బీచ్ రోడ్డులో గల రాజుగారి విగ్రహాలకు సింహాచలం దేవస్థానం ఆలయ ఏ ఈ ఓ ఆర్ వి ఎస్ ప్రసాద్ మరియు కృష్ణమాచార్యులు హరిరాజు సెక్యూరిటీ రాజు సునీల్ రాజు బాబు ప్రకృతి చికిత్సాలయం సిబ్బంది తదితరులు విగ్రహాలకి పూలమాలలువేసి ఆయన చేసిన సేవలను కొనియాడుతూ అయనకు ఘణంగా నివాళులు అర్పించారు.

# ఆరోగ్యవంతమైన సమాజ ఆవిష్కరణ కలెక్టర్ ఆకాంక్ష



విజయనగరం: ఆరోగ్యవంతమైన సమాజం ఆవిష్కరించాలని దానికి ప్రతి ఒక్కరూ పచ్చదనం, పరిశుభ్రతే ధ్యేయంగా పురోగమించాలని జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ అన్నారు. బుధవారం పట్టణ పరిధిలోని గోకపేట, రైల్వేజంక్షన్ ప్రాంతంలో పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కేంద్రంలో ప్రింట్, ఎలక్రానిక్ మీడియా ప్రతినిధులు, పోలీసులు, పోలీస్ శిక్షణా కళాశాల సిబ్బంది, హొంగార్డులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సామాజిక బాధ్యతను నెవవేరుస్తున్నారని కొనియాడారు. శ్రామిక దినోత్సవం రోజు శ్రామికులంతా పాల్గొన్నారని చాలా మర్షణీయమన్నారు. నీరు కలుషితం కాకుండాఉంటే పరిసరాలు, ఆరోగ్యకరంగా ఉంటాయన్నారు.

## ఘనంగా సుందరయ్య జయంతి వేడుకలు

రావులపాలెం : రావులపాలెం సామిల్లు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం మేడే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం, కష్టజీవుల ప్రియతమ నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య 107 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా టింబర్ డిపో అధ్యక్షుడు పోతంశెట్టి కనికిరెడ్డి, గూటం వెంకట్రావు, దుళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు సిపిఎమ్ వ్యవస్థాపకుడు పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సామిల్లు వర్కర్ల అధ్యక్షుడు గుండుపల్లి సత్యనారాయణ తదితరులు మేడే జెండాను ఆవిష్కరించారు.

# తుఫాన్ ఎదుర్కోడానికి పగడ్బందీ ఏర్పాట్లు

## మున్సిపల్ కమిషనర్ ఎస్.ఎస్.వర్మ

విజయనగరం : ఫణి తుఫాన్ ప్రభావంతో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ముందస్తుగా పగడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ ఎస్.ఎస్.వర్మ తెలియజేశారు. ఫణి తుఫాన్ సహాయ కార్యక్రమాల కోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్ (08922-225022)ను ఏర్పాటు చేసామన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తుఫాన్ నిమిత్తం నాలుగు రెస్క్యూ టీములను ఏర్పాటు చేసామని తెలిపారు. ప్రతీ పది వార్డులకు ముగ్గురు సిబ్బందిని కేటాయించామన్నారు. స్థానిక షామిల్లు యజమానులతో ఒప్పందం ద్వారా చెట్లు కట్‌చేసే 20 మిషన్లను సిద్ధం చేసామన్నారు.

అలాగే ఐదు జేసీబీలను, నాలుగు బాబ్‌కట్స్ సిద్ధంగా ఉంచామన్నారు. త్రాగునీటి సరఫరా నిమిత్తం 12 వాటర్ ట్యాంకర్లను సిద్ధం చేసామన్నారు. అన్ని మంచినీటి ట్యాంక్‌ర్ల వద్ద జనరేటర్లు ఏర్పాటు చేసామన్నారు. పురపాలక అన్ని శాఖల అధికారులు, సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి మూడు రోజుల పాటు 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించామన్నారు. అవసరమైతే అదనపు వర్కర్స్‌ను తాత్కాలికంగా తీసుకుంటామని తెలియజేశారు. పట్టణంలో లోతట్టు ప్రాంతాలను గుర్తించామన్నారు. అవసరమైతే ఆ ప్రాంతాల ప్రజలను సురక్షితమైన భవనాలకు తరలించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేసామన్నారు. తుఫాన్ సహాయక చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేయడానికి కాంట్రాక్టర్లను సిద్ధంగా ఉంచామన్నారు. తుఫాన్ కారణంగా ఎటువంటి వైఫల్యం జరిగినా సంబంధిత శాఖ సమన్వయంతో పునరుద్ధరణ చర్యలు చేపడతామన్నారు. కాలువలు పరిశుభ్రత చేపట్టేందుకు అవస రమైన బ్లీచింగ్, ఇతర క్రిమిసంహారక మందులను సిద్ధంగా ఉంచామన్నారు. పునరావాస కేంద్రాల్లో అవసరమైన ఆహారం, మంచినీటిసౌకర్యం, మందులు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశించామన్నారు. తుఫాన్ నేపథ్యంలో ప్రజలు భయభ్రాంతులకు లోనవ్వాల్సిన అవసరం లేదని, ఏ సహాయం కావాల్సినా 08922-225022 నెంబర్‌కి కాల్ చేయాలని సూచించారు.

# నిలిపివేసిన లక్ష్మీస్ ఎన్టీఆర్ చిత్రప్రదర్శన




అనకాపల్లి : పట్టణంలో రాజాధియేటర్‌లో బుధవారం ప్రదర్శించిన లక్ష్మీస్ ఎన్టీఆర్ చిత్రప్రదర్శనను రెవెన్యూ అధికారులు అర్ధాంతరంగా నిలిపివేసారు. రామ్ గోపాల్‌వర్మ దర్శకత్వంలో ఎన్టీఆర్ జీవిత చరిత్రపై తీసిన సినిమా ప్రదర్శనకు మొదటి నుంచి అనేక ఆటంకాలు ఎదురవుతూ వస్తున్నాయి. ఎన్నికల ముందు ప్రదర్శనకు రావాల్సిన ఈ సినిమాను కోర్టు నిలిపివేయాలని ఆదేశాలు ఇవ్వడంతో ఇప్పటి వరకు ప్రదర్శనకు అవకాశం రాలేదు. ఎట్టకేలకు మే 1న విడుదల చేయాలని భావించినప్పటికీ కోర్టు కారణాల రిత్యా కుదరదని రెవెన్యూ అధికారులు ప్రదర్శన మద్యలో ధియేటర్‌కు విచ్చేసి నిలిపివేయాలని ఆదేశించారు. దీంతో ప్రేక్షకులు నిరుత్సాహానికిగురయ్యారు. మద్యలో నిలిపివేసినప్పటికీ ప్రేక్షకుల టికెట్టు సొమ్మును తిరిగి ఇచ్చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా సినిమా ప్రదర్శనను మూసివేసినట్లు తెలిసింది.

# పెద్దాపురంలో 'మే డే' ఉత్సవాలు



పెద్దాపురం: 'మే డే' సందర్భంగా పెద్దాపురంలో ఏఐటియుసి, కార్మికులు పట్టణంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం స్థానిక ఏఐటియుసి, భవన నిర్మాణ కార్మికుల కార్యాలయం ఛైర్మన్ రాజా సూరిబాబురాజు అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సూరిబాబురాజు మాట్లాడుతూ కార్మికులు తమ సమస్యల పరిష్కారానికి, సమావేశాలు నిర్వహించుకోవడానికి శాశ్వత భవన నిర్మాణానికి సహకరించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి చినరాజప్పకి ధన్యవాదాలు తెలిపారు. కార్మికులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, అదేవిధంగా ప్రతి సంవత్సరం 'మే డే' ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు. స్కిల్ డెవలప్‌మెంట్‌ని మిగిలిన కార్మికులు, కొత్తగా వచ్చిన కార్మికులకు మార్గదర్శకులుగా సహకరించాలని, కార్మికులకు ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా వుంటుందని రాజా సూరిబాబురాజు అన్నారు.



ఈ కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ కె.రఘుపతి, ఎఐటియుసి అభ్యర్థులు పెంటకోట సత్తిబాబు, గడపా శివకుమారం, నీలంశెట్టి సీను, గరగ బాబి, యర్రా రామకృష్ణ, వైస్ ఛైర్మన్ త్సలికి సత్యభాస్కర్, నూతలపాటి అప్పలకొండ, కలకపల్లి రాము, రంధి సత్యనారాయణ, కాకినాడ సత్యనారాయణ, కౌన్సిలర్లు, 400మంది కార్మికులు పాల్గొన్నారు.

## జివియంసికి చెందిన అన్ని విభాగాలు సమర్ధవంతంగా

# తుఫాను సహాయక చర్యల్లో భాగస్వాములు కావాలి

- మే నెల 4వ తేది వరకు అప్రమత్తంగా ఉండండి
- 2, 3 వ తేదీలలో డిజాస్టర్ మేనేజిమెంట్ మోడ్‌లోకిరావాలి
- అందరు హెచ్.ఓ.డిలు అందుబాటులో ఉండాలి
- త్రాగునీటిసరఫరా, శానిటేషన్‌ను నిరంతరం నిర్వహించండి

**- కమిషనర్ హరినారాయణన్**

విశాఖపట్నం : జివియంసికి చెందిన అన్ని విభాగాలు సమర్ధవంతంగా తుఫాను సహాయక చర్యల్లో భాగస్వాములు కావాలని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. తనఛాంబర్ నుండి అందరు విభాగాధిపతులతో బుధవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. చీఫ్ సెక్రటరీ , జిల్లా కలెక్టర్స్ సూచనలు, ఆదేశాల మేరకు మే నెల 4వ తేదీవరకు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. 2,3 తేదీలలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ మోడ్‌లోకి రావాలని హితవు పలికారు. అందరు హెచ్.ఓ.డిలు, అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. త్రాగునీటిసరఫరాకు లోపం లేకుండా, శానిటేషన్‌ను నిరంతరం నిర్వహించాలని సూచించారు. అన్ని పంపింగ్ స్టేషన్లలో జనరేటర్స్ ఏర్పాటు చేయాలని, త్రాగునీటి ట్యాంకర్స్ డ్రైవర్ల మొబైల్ నెంబర్లు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. త్రాగునీటి సరఫరాలో నాణ్యతా లోపాలు లేకుండా చూడాలని కోరారు. 10 లక్షల త్రాగునీటి ప్యాకెట్లను సిద్ధం చేసి అవసరమైన చోటికి సరఫరాకు దోహదపడాలని పేర్కొన్నారు. శానిటేషన్ లో భాగంగా గెడ్డలు, కాలువల్లో చెత్త లేకుండా చూడాలని, ఇ.ఇలు, ఏ.యం.ఓ.హెచ్‌లు యుజిడి ఓవర్‌ఫ్లో అవ్వకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

100 వరకు చెట్లు కటింగ్ బ్లేడ్స్, జెసిబిలు సిద్ధం చేయాలని కోరారు. నగరంలో 65 చోట్ల వీధిదీపాలు, మౌళిక సదుపాయాలు తక్కువగా ఉన్నందున ఏర్పాటుకు చొరవ చూపాలని పేర్కొన్నారు. యుద్ధ ప్రాతిపదికన తుఫాను సహాయక చర్యలు నిర్వహించాలని ఆదేశించారు. అదనపు కమిషనర్ (జనరల్) జివి వియస్ మూర్తి, సి.యం.ఓ.హెచ్ డా.ఏ హేమంత్, అందరు జోనల్ కమిషనర్లు బాద్యతాయుతంగా వ్యవహరించి సహాయ, పునరావాస చర్యలు చేపట్టాలని కోరారు.

# చిట్టివలస జ్యూట్‌మిల్‌ను సందర్శించిన అవంతీ




భీమునిపట్నం : చిట్టివలస జ్యూట్ మిల్‌ను మేడే సందర్భంగా బుధవారం భీమిలి వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి అవంతి శ్రీనివాస్ సంద ర్శించారు. లోపల పాడయిన మిషన్లు చూసి బాధ వ్యక్తం చేశారు.

ఐదు వేల మంది కార్మికులు పని చేస్తున్న జ్యూట్ మిల్ ఈ స్థితి లో వుండడం మన దుందృష్టం అన్నారు. ఐ.ఎన్.టి.యు.సి. కాంగ్రెస్ కార్మిక సంఘం, ఏ.ఐ.టి.యు.సి. యూనియన్ నాయకులు పాల్గొని మిల్ సమస్యను వివరించారు. ఈ సందర్భంగా అవంతి శ్రీనివాస్ మాట్లా డుతూ ముందుగా కార్మికులకు మేడే శుభా కాంక్షలు తెలిపారు. వై.ఎస్.ఆర్ పార్టీ అధికారం లోకి రాగానే ముందుగా జ్యూట్ మిల్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తా నని హామీ ఇచ్చారు. తరువాత జే.సి.ఐ. వెంకటరత్నం తో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం అడిగి తెలుసుకున్నారు. రెండు రోజుల్లో జేసిఐని కలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాలు నాయకులు జీరు వెంకటరెడ్డి, సరగడ సూరిబాబు, దల్లి అప్పలరెడ్డి, ఎం. ఆదినారాయణ, అల్లు బాబురావు, కొండపు ఈశ్వరరావు, వైసిపి నాయకులు ఎస్. కరుణాకర్ రెడ్డి, జగ్గుపల్లి ప్రసాద్, చిల్ల భాస్కర్ రెడ్డి, అక్కర మాని రామునాయుడు, చిప్పాడ వెంకటేష్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సబ్బవరంలో ఘనంగా మేడే వేడుకలు



సబ్బవరం : ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా సబ్బవరం మండలంలో కార్మికులు బుధవారం ఘనంగా నిర్వహించారు. సబ్బవరం మూడు రోడ్లు కూడలిలో సిఐటియు ఆధ్వర్యంలో భవన కార్మికులు, అంగన్వాడీ కార్యకర్తలు ఆధ్వ ర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధులుగా సిఐటియు జిల్లా నాయకులు గండి నాయనిబాబు పాల్గొని పతాకాన్ని ఆవిష్కరించారు. కలాసీ కార్మికులు ఆఫీస్ వద్ద గండి బోయిన నూకరాజు పతాకాన్ని ఎగురవేశారు. గుల్లే పల్లిలో ముఠా కార్మిక నాయకులు వెంకటరమణ ఆవిష్కరించారు. సబ్బవరంలో మూడు రోడ్ల కూడలిలో జరిగిన సభలో సిఐటియు జిల్లా నాయకులు గండి నాయనిబాబు మాట్లాడుతూ కార్మికులకు వారి కుటుంబాలకు మేడే శుభాకాంక్షలు తెలియజేసారు.చికాగో నగరంలో 8 గంటలు పనిదినం కోసం ప్రారంభమైన కార్మికోద్యమం 1866 నుండి ప్రపంచ వ్యాప్తంగా మేడే 1వ తేదీన కార్మికులు జరుపుకుంటున్నామన్నారు. అసంఘటిత రంగంలో ఉనన కార్మికులకు కనీస వేతనం 18 వేలు రూపాయలుగా ఉండాలని ప్రావిడెంట్ ఫండ్, గ్రాడ్యుయేట్ ఇన్సూరెన్స్ లాంటి సదపాయాలతో పాటు మహిళలకకు భద్రత కల్పించాలని అన్నారు. ఏ పార్టీలు అధికారంలోకి వచ్చినా కార్మికహక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ కార్మిక నాయకులు పూడి అప్పలనాయుడు, గొంతిన అప్పారావు, ఎమ్‌గౌరీష్, సిఐటియు నాయకులు వి.సత్యవతి, కోటి, వి.వి. రమణమ్మ, వరలక్ష్మి బిల్డింగ్ మధు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యానాంలో ఘనంగా మేడే దినోత్సవం

## కార్మికులు, యాజమాన్యం ఐక్యంగా ముందుకు సాగాలి : ఈలప్రోలు



యానాం : ప్రపంచ కార్మిక (మే డే) దినోత్సవాన్ని యానాంలోని వివిధ కార్మిక సంఘాలు ఘనంగా నిర్వహించాయి. బుధవారం స్థానిక డా.అంబేద్కర్ సర్కిల్ (పాత బస్టాండ్) వద్ద యానాం రైసు మిల్లు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మే డే దినోత్సవంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, యానాం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి ఈలప్రోలు విష్ణువర్ధనరావు పతకాన్ని ఆవిష్కరించి ఘనంగా నివాళులర్పించారు. డా.బి.ఆర్. అంబేద్కర్ నిలువెత్తు కాంస్య విగ్రహానికి ఈలప్రోలు విష్ణువర్ధనరావు, యూనియన్ అధ్యక్షులు కొప్పిశెట్టి నాగేశ్వరరావు, కార్యదర్శి తిరికోటి శ్రీనివాస్, నాటి శ్రీనివాస్, దాసరి రాజు, యాళ్ళ సత్తిబాబు, శ్రీను, బొందల రాము, సూరిబాబు, నాగరాజు, యాళ్ళ శ్రీను, ఏడుకొండలు, త్రిమూర్తులు, అప్పారావులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అరుణ పతాకం ఆవిష్కరణ సందర్భంగా కార్మికులనుద్ధేశించి విష్ణువర్ధనరావు మాట్లాడారు. యానాంలో పరిశ్రమల మనుగడ చాలా దుర్భిక్షంగా మారిందని, వాటిని నివారించడానికి కార్మికులు, యాజమాన్యం ఐక్యంగా కలిసి పోరాటం ద్వారా సాధించుకోవాలన్నారు. ఉద్యోగాలు, పనులు లేక అగ్రవర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ తరుణంలో ప్రభుత్వమే మంచి ప్రణాళికతో ముందుకు రావాలన్నారు. యానాం సంరక్షణ కార్మికుల సమస్యలు పరిష్కారం నిమిత్తం కలిసి ముందుకు వెళ్ళడానికి పారిశ్రామిక వేత్తలు, వ్యాపారులు సిద్ధంగా వున్నారని ఇందుకోసం తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు.

## తుఫాను సందర్భంగా విద్యుత్‌కు అంతరాయం కలగకుండా చూడండి

### ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె. రాజ బాపయ్య

విశాఖపట్నం : 'ఫోని' తుఫాన్ ప్రభావం వలన ఏర్పడబోయే విద్యుత్ అవాంతరాలను, ప్రమాదాలను నివారించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె. రాజ బాపయ్య సంస్థ ఆపరేషన్ విభాగపు అధికారులను ఆదేశించారు.

ముందస్తు చర్యలలో భాగంగా అవసరమైన యంత్రాంగాన్ని, సిబ్బందిని సిద్ధంగా ఉంచామని సంస్థ పరిధిలోని విజయనగరం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి 5 వేల మంది లేబర్ ను శ్రీకాకుళం తరలించామన్నారు. తుఫాన్ ప్రభావితమయ్యే ప్రాంతాలుగా గుర్తించిన పలాస, సోంపేట, టెక్కలి సబ్ డివిజన్లకు ముగ్గురు చీఫ్ జనరల్ మేనేజర్లను, ఇచ్ఛాపురం, కంచిలి, సోంపేట, వజ్రపు కొత్తూరు, మందస, పలాస, కవిటి, నందిగం, టెక్కలి, సంతబొమ్మాళి, గార, పోలాకి మండలాలకు 12 మంది జనరల్ మేనేజర్లను, 34 సబ్ స్టేషన్లకు 34మంది డివిజనల్ ఇంజనీర్లను, 125 ఫీడర్లకు 125 మంది అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లకు బాధ్యతలు అప్పగించామన్నారు.

అదే విధంగా 12వేల విద్యుత్ స్తంభాలను, 50 క్రేన్లు, 40 పోల్ డ్రిల్లింగ్ యంత్రాలు, 40 జనరేటర్లు, 70 విద్యుత్ రంపాలు, 2వేల ట్రాన్సఫార్మర్లు, విద్యుత్ తీగలు, క్రాస్ ఆర్మ్, ఇన్సులేటర్లు మొదలైన సామాగ్రిని ఇప్పటికే ఆయా మండలాలకు తరలించామని, ఇంకా అవరమైన వాటిని సమకూర్చుకుంటున్నామన్నారు.

వినియోగదారులనుంచి వచ్చే ఫిర్యాదులను, సమస్యలను నమోదు చేసుకునేందుకు శ్రీకాకుళం సర్కిల్ కార్యాలయం, విశాఖపట్నం కార్పొరేట్ కార్యాలయంలో కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేశామని సి.యం.డి. కె, రాజ బాపయ్య తెలిపారు. తెగిపడిన విద్యుత్ వైర్లు, పడిపోయిన విద్యుత్ స్తంభాలను, పాడైపోయిన ట్రాన్ఫార్మర్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని, వాటి సమాచారాన్ని టోల్ ఫ్రీ నెం. 1912, కమాండ్ కంట్రోల్ సెంటర్ల నెంబర్ల (శ్రీకాకుళం 9490612633, విశాఖపట్నం 0891 2853854)కు తెలియజేయాలని విజ్ఞప్తి చేసారు.

## మధురవాడలో పలు చోట్ల ఘనంగా కార్మిక దినోత్సవవేడుకలు



మధురవాడ : మహా విశాఖ 4 , 5 వార్డుల్లో అంతర్జాతీయ కార్మికుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి, ఈ సందర్భంగా సి ఐ టి యు, ఏఐటియుసి వంటి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో యూనియన్ నేతలు పతాకాలను ఆవిష్కరించారు చంద్రంపాలెం స్కూల్ సమీపంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో క్వారీ సొసైటీ కార్యదర్శి వాండ్రాసి రవి జెండాను ఆవిష్కరించారు, అనంతరం మాట్లాడుతూ ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయంలో మేమూ మనుషులమే, మా శక్తికి కూడా పరిమితులుంటాయి. ఈ చాకిరీ మేం చేయలేమని పని ముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడటం, చివరకు ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనం. 24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గంటలు విశ్రాంతి (రెస్టు), ఇంకా ఎనిమిది గంటలు రిక్రీయేషన్ అన్నవి ఈ పోరాటం ద్వారా సాధించుకున్నారు అప్పటినుంచి మే 1 న కార్మిక దినోత్సవాన్ని జరుపుకొంటున్నారని తెలిపారు, అలాగే జోనల్ కార్యాలయం వద్ద సిఐటియు యూనియన్ జెండాను నాలుగో వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ రమణ మూర్తి, సిఐటియు నాయకుడు అప్పలరాజు జెండాను ఎగరవేశారు, సిపిఐ కార్యాలయం వద్ద మరుపల్లి పైడ్రాజు జెండాను ఆవిస్కహరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులందరూ ఐక్యంగా ఉండాలని కార్మికుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు

## ప్రత్యేక సినీ సంగీత విభావరి 5న

### - పోస్టర్ ఆవిష్కరించిన సియు విసి జిఎస్ఎన్ రాజు



విశాఖపట్నం : ఈ నెల 5న మానవుడే.. మహనీయుడు పేరిట ప్రత్యేక సినీ సంగీత విభావరి నిర్వహించనున్నట్లు శృతిలయ, సాంస్కృతిక, లలిత, సినీ సంగీత సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల ప్రభాకర్ తెలిపారు. బుధవారం ఉదయం వెంకోజిపాలెంలోని సెంచూరియన్ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య జి.ఎస్.ఎన్.రాజు నివాసంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను విసి విడుదల చేశారు. ఈసందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీన సాయంత్రం 6 గంటలకు మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో నిర్వహించనున్న సినీ సంగీత విభావరిలో నగరానికి చెందిన ప్రఖ్యాత గాయనీగాయకులు తమ గాన మాధుర్యంతో ఓలలాడించనున్నారని చెప్పారు. ఈసందర్భంగా విజయ సాయి యోగా స్వచ్ఛంధ సేవా సంస్థ అధ్యక్షులు కె.ఎ.రాజును ఆత్మీయ సత్కారం చేయనున్నామన్నారు. సంగీత అభిమానులంతా విచ్చేసి విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది ఎస్.ఎస్.ఎన్.రాజు, మెలోడి క్రియేటర్స్ అధినేత సిహెచ్.వి. సత్యనారాయణ, ఘంటసాల క్రీడ సాంస్కృతిక సంఘం వ్యవస్థాపకులు చెన్నా తిరుమలరావు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, కళాపోషకులు అనిశెట్టి నెహ్రూ, గాయకుడు ఎం. పుండరీ కుమార్‌లు హాజరయ్యారు.

## ఆట పాటలతోనే పరిపూర్ణ వ్యక్తిత్వం

### *తల్లిదండ్రులే తొలి గురువులు*

### *వేసవి శిక్షణా తరగతుల ప్రారంభం లో మెట్రోపాలిటన్ కమిషనర్ బసంత్ కుమార్*



విశాఖపట్నం : వి ఏం ఆర్ డి ఏ, 01 మే : ఆట పాటలతోనే బాలలకు పరి పూర్ణ వ్యక్తిత్వం అలవడుతుందని మెట్రోపాలిటన్ కమిషనర్ బసంత్ కుమార్ పేర్కొన్నారు. వి ఏం ఆర్ డి ఏ ఆధ్వర్యం లో ఈ నెల 1 నుండి 31 వరకు ఒక నెల రోజుల పాటు నిర్వహించనున్న వేసవి శిక్షణా తరగతులను బుధవారం బాలల ప్రాంగణం లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ బసంత్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఆట పాటలకోసం డ్రిల్, క్రాఫ్ట్ వంటి ప్రత్యేక తరగతులు ఉండేవని , వీటి వలన మానసిక ఉల్లాసమే కాక శారీరక శ్రమ విలువ కూడా తెలిసేదని అన్నారు. ముఖ్యంగా పిల్లలకు తల్లి దండ్రులే తొలి గురువులని, క్రీడలపట్ల ఆసక్తిని పెంచేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. క్రీడలలో ఉన్నవారు

ఒక సారి ఓడినా గెలుపు కోసం మరలా ప్రయత్నం చేస్తారని , గెలుపు వోటములను ఒకేలా స్వీకరిస్తారని, దానివలన ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనే శక్తి వస్తుందని అన్నారు. క్రీడలతో పాటు నీతి నియమాల గురించి కూడా తల్లిదండ్రులే నేర్పాలని, వీలైనంత వరకు పిల్లల్ని టీవీ లకు దూరంగా ఉంచాలని హితవు పలికారు. ఈ నెల రోజుల శిక్షణ తరగతులకు ఇప్పటివరకూ 225 మంది దరఖాస్తులు చేసుకున్నారని వీరికి డ్రాయింగ్, వెస్టర్న్ డాన్స్ , యోగా, చెస్, కరాటే అంశాలలో సుశిక్షుతులైన కోచ్ లతో శిక్షణ అందించనున్నామని తెలిపారు.

ఆసక్తి గలవారు 2వ తేదీన కూడా దరఖాస్తు చేస్తుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమం లో వైజాగ్ ఫిల్మ్ సొసైటి సెక్రెటరీ నరవ ప్రకాష్‌రావు , వి ఏం ఆర్ డి ఏ చీఫ్ అక్కౌంట్స్ ఆఫీసర్ హరి ప్రసాద్, పి ఆర్ ఓ ఎస్. జానకమ్మ, పిల్లలు, వారి తల్లి దండ్రులు అధిక సంఖ్యలో హాజరైనారు.

## ఘనంగా మే డే ఉత్సవాలు

పిఠాపురం రూరల్ : మండల పరిధిలో మల్లం గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ ( మార్క్సిస్ట్) ఆధ్వర్యం లో మేడే సిపిఎం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కూరాకుల సింహాచలం మాట్లాడుతూ కేంద్రాల్లో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక కార్మికుల చట్టాలు మార్పు చేసేందుకు పెద్ద ఎత్తున పూనుకున్నాయని విమర్శించారు. కార్మికులకు చట్టాలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపడం లేదని పేర్కొన్నారు. కార్మికులకు సంక్షేమ పథకాలు ప్రకటించి అమలు చేయడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారని పేర్కొన్నారు. బడా కార్పొరేట్ శక్తులకు కోట్లాది రూపాయలు రాయితీలు ఇస్తున్న ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలు నామమాత్రంగా ఉంటున్నాయన్నారు. ఈ కాలంలో కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించి కార్మిక వ్యతిరేక విధానాలు తిప్పికొట్టడం జరిగిందన్నారు. మేడే స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మామిడి ఆశీర్వాదం, కే. నాగ వెంకటలక్ష్మ, బత్తిన చక్రధర్, బుర్ర వీరేష్. బుర్ర సుబ్బారావు, అడబాల వీరభద్రరావు లు పాల్గొన్నారు. అనంతరం విరవాడ గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు రుద్రవరం భూలోకం ఎర్ర జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కే సింహాచలం మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మికులందరూ తమ సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు నాయకులు పెదపాటి పాము తల్లి, జి . ధనుంజయ్, డి వెంకట్రావు, బి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల సమస్యలు పరిష్కరించాల్సిందే

### - రాష్ట్ర స్థాయి కవితల పోటీలకు విశేష స్పందన - అతిధులు చేతులు మీదుగా బహుమతులు ప్రనం



విశాఖపట్నం : దశాబ్దాలుగా గిరిజనుల సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని పలువురు వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన గిరిజనుల తలరాతలు మాత్రం మారడం లేదని వీరంతా ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గిరిజనుల సంక్షేమానికి కట్టుబడి ప్రభుత్వాలు పనిచేయాలని వీరంతా పిలుపునిచ్చారు. గిరిజనుల సమస్యలపై గిరిజన ఉజ్వల యువజన సంస్థ నిర్వహించిన రాష్ట్ర స్థాయి కవితల పోటీల విజేతల బహుమతి ప్రధానోత్సవం బుధవారం డాబాగార్డెన్స్ వీజేఫ్ ప్రెస్ క్లబ్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ గిరిజనుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మంచి ఉద్దేశంతో రాష్ట్ర స్థాయి కవితల పోటీలు నిర్వహించిన నిర్వాహకులను అభినందిస్తున్నామన్నారు. ఇప్పటికి కూడా మన్యంలో పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. వారికి సరైన రీతిలో మౌళిక సదుపాయాలు కూడా లేకపోవడం విచారకరమన్నారు. అన్ని విధాలుగా వెనుకబడి ఉన్న గిరిజనులను ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. పోటీల నిర్వాహకుడు బాకా లవకుశ గిరిజన ప్రాంతాల్లో అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. కవితల పోటీ నిర్వాహక కమిటీ ఛైర్మన్ సత్యాడ నరసింగరావు రచయితగా, షార్ట్ ఫిల్మ్ దర్శకుడిగా , సామాజిక ఇతివృత్తం కథలకు ప్రాధాన్యత ఇస్తూ మంచి సందేశాత్మక చిత్రాలను తీస్తున్నారని కొనియాడారు. లవకుశ, సత్యాడ నరసింగరావు కలిసి గిరిజన సమస్యలపై కవితల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రముఖ కవి, సినీ పాటల రచయిత సతివాడ శ్రీకాంత్ మాట్లాడుతూ గిరిజన సమస్యలు బయట ప్రపంచానికి తెలిసేందుకు ఈ పోటీలు నిర్వహించారన్నారు. విజేతలందరూ కూడా ఈ పోటీలకు మంచి కవితలను పంపించారని కొనియాడారు. దీంతో పాటు మహాకవి శ్రీశ్రీపై శ్రీకాంత్ రాసిన కవితలను చదివి వినిపించారు. విజేతలకు అతిధులు చేతులు మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు, శ్రీకాంత్లను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

కార్యక్రమంలో గిరిజన ఉజ్వల యువజన అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బాక లవకుశ, రాంబాబు, కవితల పోటీల నిర్వాహక కమిటీ ఛైర్మన్ సత్యాడ నరసింగరావు, సభ్యులు శరత్ చంద్ర, బాక మృదుల, అవంతి కంప్యూటర్స్ డైరెక్టర్ కోన ప్రకాష్, యశ్వంత్ కుమార్, శశి తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవున్ని దర్శించిన బీజేపీ నాయకులు

అన్నవరం.....తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని బిజెపి రాష్ట్ర సంఘటన కార్యదర్శి మధుకర్,జిల్లా అధ్యక్షుడు మాలకొండయ్య శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతము పలికారు.వీరికి దర్శనానంతరము వేద పండితులు వేద ఆశీర్వాదములు అందజేసి శ్రీ స్వామివారి ప్రసాదమును అందజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ,ట్రస్ట్ బోర్డు మెంబర్ సత్తిరాజు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిరంజీవి కామర్సు, విస్తారక్ హరికృష్ణ,బీజేపీ నాయకులు దిలీప్ కుమార్,పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



గాజువాక : బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో దోహదపడతాయని నిత్యనారాయణ సేవాట్రస్టు జిల్లా అధ్యక్షులు వి.ఆర్.నాగేశ్వరరావు అన్నారు. బుధవారం పాతగాజువాక కూడలి 38 బస్ స్టాప్ వద్ద భగవాన్ శ్రీ సత్యసాయిబాబా భక్తమండలి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటుచేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిత్యనారాయణ సేవాట్రస్టు జిల్లా అధ్యక్షులు వి.ఆర్.నాగేశ్వరరావు పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ప్రతి సంవత్సరం వేసవి కాలంలో ప్రధాన మార్గాలలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు భగవన్ శ్రీసత్యసాయి బాబా అశీసులతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరంకూడా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఎండలో ప్రయాణించే ప్రయాణికులకు దాహార్తిని తీర్చి కొంత ఉపసమనం కలిగించేందుకు ఈ చలివేంద్రం ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో భాగంగా బాటసారులకు, బస్సులలో ప్రయాణించే ప్రయాణికులకు మజ్జిగ ,మంచినీళ్లు అందజేశారు.ఈ కార్యక్రమం లో గాజువాక సమితి యూత్ ప్రతినిదులు, బిహెచ్ఇఎల్ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మేడేస్ఫూర్తితో కార్మికరాజ్య నిర్మాణం జరగాలి

### : సిటూ రాష్ట్ర అధ్యక్షులు నర్సింగరావు



గాజువాక :మేడే స్ఫూర్తితో కార్మిక వర్గాలకు అనుకూలమైన రాజ్యనిర్మా ణానికి కృషి చేయాలని సిటూ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్. నర్సింగరావు పిలుపు నిచ్చారు.మేడే సందర్భంగా బుధవారం స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో పలుచోట్ల జరిగిన వేడుకలలో పతాకావిష్కరణ నిర్వహించారు.ఈ సందర్భంగా సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ ప్రస్తుతం కార్మికవర్గం పొందిన హక్కులు, కార్మికచట్టాలు ప్రభుత్వాలు,యాజమాన్యాలు దయాదాక్షిణ్యంతో ఇచ్చినవి కాదని,పూర్వ కార్మికవర్గం చేసిన అశేష త్యాగాల ఫలితమన్నారు.మేడే స్ఫూర్తితో మన దేశంలో కూడా కార్మికవర్గం అనేక పోరాటాలు,త్యాగాలు చేసి 44 కార్మిక చట్టాలను సాధించుకుందని అన్నారు.1886వ సంవత్సరంలో మే 1వ తేదిన అమెరికాలోని చికాగో నగరంలో వేలాది మంది కార్మికులు అదే విధంగా హౌరా రైల్వే కార్మికులు కడంతొక్కి 8 గంటల పని వేళలను సాధించుకున్నారని గుర్తుచేసిన ఆయన నాడు సాధించిన విజయానికి గుర్తుగా నాటి పోరాటంలో అమరులైన కార్మిక సోదరులకు శ్రద్ధాంజలి ఘటించేందుకు ప్రపంచవ్యాప్తంగా కార్మికవర్గం ప్రతి సంవత్సరం మే 1న మేడే వేడుకలు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు.అనంతరం స్టీల్ గుర్తింపు యూనియన్ ప్రధానకార్యదర్శి వైటి దాస్ మాట్లాడుతూ ఈ దేశంలో కార్మికరాజ్యం సాధనకోసం పాటుపడుతున్న రాజకీయపార్టీల తరపున కార్మికులు,ప్రజలు ఎన్నికల్లో బరిలోనిలిచి చట్టసభల్లో అడుగుపెట్టినప్పుడే కార్మికుల జీవితాల్లో మార్పు వస్తుందని పేర్కొన్నారు. ఐక్యత,సంఘబలం,ఆందోళన,పోరాటం లేనిదే కార్మికహక్కులు సాధించలేమన్న ఆయన విశాఖస్టీల్ కార్మికవర్గం పోరాటాలతో అనునిత్యం కార్మికులను చైతన్యవంతులను చేయడంలో తమవంతు పాత్ర పోషిస్తున్నారని అన్నారు.స్టీల్ గుర్తింపు యూనియన్ అధ్యక్షులు అయోధ్యరామ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాలలో స్టీల్ గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి వైటి దాస్,సిఐటియు నగర నాయకులు ఎన్ రామారావు,జె .సింహాచలం, .అప్పారావు, నీలకంఠం,కె గంగాధరరావు, సత్యన్నారాయణ వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు,అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## గృహనిర్మాణ శాఖ అధికారులతో ఆర్డీఓ సమీక్ష

అమలాపురం: 2019-20 సంవత్సరానికి సంబంధించి ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణ పథకం క్రింద ఇంతవరకు నిర్మాణం చేపట్టని గృహాలు అన్నింటిని సత్వరం గ్రౌండింగ్ చేయాలని అమలాపురం రెవన్యూ డివిజనల్ అధికారి బి.వెంకటరమణ గృహనిర్మాణ అధికారులను ఆదేశించారు. బుధవారం అమలాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో 2019-20 ఆర్థిక సంవత్సరానికి మంజూరు అయిన ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణ పథకం క్రింద మంజూరైన గృహాలు, అలాగే 2016-17, 2017-18 సంవత్సరాలకు సంబందించిన ప్రధాన మంత్రి, ఆవాసయోజన పథకం క్రింద మంజూరు అయిన గృహాలపైన ఆర్డీఓ గృహ నిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ జివి ప్రసాద్‌తో కలిసి సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు 2019-20 ఎన్టీఆర్ గృహ నిర్మాణంపై ప్రత్యేక దృష్టిపెట్టి గ్రౌండింగ్‌లో ఉన్న గృహాలు అన్నింటిని సత్వరం పూర్తి చేయాలని ఆర్డీఓ తెలిపారు. అలాగే ఇంకా ప్రారంభం కాని గృహాలు సత్వరం ప్రారంభించాలన్నారు.

ఎన్నికల కోడ్ ఎత్తివేసిన వెంటనే గృహాలను నిర్మాణం చేపడతామని, అలాగే గ్రౌండింగ్‌లో ఉన్న గృహ నిర్మాణాలను 3 నెలల్లో పూర్తి చేస్తామని ఇఇ తెలిపారు. ఈ సమావేశంలో గృహనిర్మాణశాఖ డిఇఇ, అసిస్టెంట్ ఇంజనీర్లు, వర్కు ఇనస్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# జెట్ సిబ్బందికి వరుస ఆఫర్లు

ముంబయి: ఆర్థిక సంక్షోభంతో సేవలు తాత్కాలికంగా నిలిపివేసిన జెట్ ఎయిర్‌వేస్ సిబ్బందిని అనేక జాతీయ, అంతర్జాతీయ విమానయాన సంస్థలు ఉద్యోగాలు కల్పిస్తున్నాయి. తాజాగా టాటా-సింగపూర్ ఎయిర్‌లైన్స్ సంయుక్తంగా నిర్వహిస్తున్న విస్తారా ఎయిర్‌లైన్స్ ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించింది. 100-500 పైలట్లు, 400 మంది క్యాబిన్ సిబ్బందిని ఎంపిక చేసేందుకు ఇంటర్వ్యూలు చేపట్టింది. సంస్థ ప్రారంభమై మూడు సంవత్సరాలు కావొస్తున్నా, ఇంత పెద్ద సంఖ్యలో ఉద్యోగులను తీసుకోవడం ఇదే మొదటిసారని విస్తారా యాజమాన్యం తెలిపింది.

**శిక్షణ ఇచ్చే పని లేనందుకే..!**

అయితే కొత్తవారిని ఎంపిక చేసి, వారికి నెలల పాటు శిక్షణ ఇచ్చి, విధుల్లోకి తీసుకోవడం సంస్థలకు వ్యయప్రయాసలతో కూడిన పని అనే చెప్పుకోవాలి. మొన్నటి వరకూ జెట్ ఎయిర్‌వేస్‌లో విధులు నిర్వర్తించిన సిబ్బందికి శిక్షణ ఇవ్వాల్సిన అవసరం లేదని, వారిని నేరుగా విధుల్లోకి పంపించవచ్చని నిర్ధరించుకున్న విస్తారా పెద్దసంఖ్యలో ఉద్యోగుల్ని తీసుకుంటుంది. అందుకే మొదటి పాధాన్యం మాత్రం జెట్ ఎయిర్‌వేస్ నుంచి వచ్చిన వారికే అని బాహాటంగానే చెప్పేసింది సంస్థ. అందివచ్చిన అవకాశాన్ని వినియోగించుకునేందుకు ఏకకాలంలో గురుగ్రామ్, ముంబయి నగరాల్లో ఇంటర్వ్యూలు నిర్వహించింది. ఇప్పటి వరకూ విస్తారా దేశవ్యాప్తంగా మాత్రమే విమాన సేవలందిస్తోంది. ఈ సిబ్బంది విధుల్లోకి చేరగానే అంతర్జాతీయ విమాన సేవలను ప్రారంభించేందుకు సంస్థ కసరత్తు చేస్తోంది.

**విమానాలు లీజుకు ఇస్తారా..?**

ఇదే తరహాలో జెట్ ఎయిర్‌వేస్‌కు చెందిన 100 మంది పైలట్లు సహా 500 మంది సిబ్బందిని తమ సంస్థలోకి తీసుకోనున్నట్లు చౌక ధరల విమానయాన సంస్థ స్పైస్ జెట్ ఇప్పటికే ప్రకటించింది. మరోపక్క జెట్ చేతిలో ఉన్న 10 బోయింగ్ 777 భారీ విమానాల్లో ఐదింటిని తమకు లీజు ప్రాతిపదికన ఇవ్వాలని ఎయిర్ ఇండియా ఇదివరకే ఎస్బీఐ ఛైర్మన్‌కు లేఖ రాసింది. ఆ విమానాలు అందుబాటులోకి వస్తే అంతర్జాతీయ సేవలను మరింత విస్తరించే యోచనలో ఎయిర్ ఇండియా ఉంది.

**అంధకారంలో సిబ్బంది భవితవ్యం**

ఆర్థిక సంక్షోభం తలెత్తిన సమయంలో పెట్టుబడులు రాక, చేసిన అప్పులు తీర్చలేని స్థితికి చేరుకున్న జెట్‌ఎయిర్‌వేస్ చేరుకున్న విషయం తెలిసిందే. దీంతో ఈ సంస్థకు అప్పులిచ్చిన ఎస్బీఐ నేతృత్వంలోని బ్యాంకుల కన్సార్షియం యాజమాన్య హక్కులను సొంతం చేసుకున్నాయి. సిబ్బంది జీతాలకు, విమానాల ఇంధనానికి కూడా నిధులు సమకూరక పోవడంతో ఏప్రిల్ 17 నుంచి విమాన సేవలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు జెట్ ప్రకటించింది. ఈ నిర్ణయంతో 1,300 మంది పైలెట్లు, 2000 మంది క్యాబిన్ క్రూ కలిపి మొత్తం 22,000 మంది సిబ్బంది భవితవ్యం అంధకారంలోకి వెళ్లిపోయింది.

# ఫైబర్ నెట్ ప్రాజెక్టు వెనుక రూ.10 వేల కోట్ల కుంభకోణం

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు వి విజయసాయి రెడ్డి



అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ఏపీ ఫైబర్ నెట్ ప్రాజెక్టు వెనుక భారీ కుంభకోణం ఉందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు వి విజయసాయి రెడ్డి ఆరోపించారు. ఈ ప్రాజెక్టును పర్యవేక్షించడానికి ప్రత్యేకంగా నెలకొల్పిన కార్పొరేషన్ లో 10 వేల కోట్ల రూపాయల మేర కుంభకోణం దాగి ఉందని ఆయన అన్నారు. దీనిపై దర్యాప్తు చేయించాల్సిన అవసరం ఉందని చెప్పారు. అరసు పేరుతో ఇదే తరహా ప్రాజెక్టును తమిళనాడులో చేపట్టారని, అది దారుణంగా విఫలమైందని గుర్తు చేశారు. అరసు ప్రాజెక్టును కాపీ కొట్టి చంద్రబాబు ఏపీ ఫైబర్ నెట్ ను అమలు చేస్తున్నారని విమర్శించారు. తనకు డప్పు కొట్టని టీవీ ఛానెళ్ల సిగ్నళ్లను అడ్డుకోవడానికే ఏపీ ఫైబర్ నెట్ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశమని విజయసాయి రెడ్డి విమర్శించారు. ఈ ప్రాజెక్టును అమలు చేయడానికి 10 వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేశారని ధ్వజమెత్తారు. చివరికి- ఉద్యోగులకు జీతాలను కూడా ఇవ్వలేని స్థితికి రాష్ట్ర ఖజానాను తీసుకొచ్చారని ఆరోపించారు. ఎన్నికల ప్రచార సమయంలో హైదరాబాద్ నుంచి కోటి రూపాయలు రాజమండ్రికి తరలిస్తూ పట్టుబడిన కేసులో ముద్దాయి మురళీ మోహన్ ఎక్కడ ఉన్నారని సాయిరెడ్డి ప్రశ్నించారు. పోలీసులు తనను అరెస్టు చేస్తారనే భయంతో ఆయన విశాఖపట్నంలో తలదాచుకున్నట్టు వార్తలు వస్తున్నాయని చెప్పారు. మురళీమోహన్ ఎక్కడ ఉన్నారో తెలిసినా, పోలీసులు ఆయనను ఎందుకు అరెస్టు చేయట్లేదని నిలదీశారు. కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరి సీబీఐ కళ్లుగప్పి తిరుగుతున్నారని చెప్పారు. ఎన్నికల ఫలితాలు వెలువడే రోజు మే 23 తర్వాత ఇంకెంత మంది అజ్ఞాతంలోకి వెళ్తారోనని సాయిరెడ్డి ఎద్దేవా చేశారు. న్యాయ వ్యవస్థ, సీబీఐ, ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్, విజిలెన్స్ కమిషన్ వంటి సంస్థల్లోకి తన వాళ్లను తెలివిగా జొప్పించగలిగానని చంద్రబాబు చెప్పుకొంటున్నారని, అలాగే- ఎన్నికల సంఘంలో కూడా తన వాళ్లను ఉండేలా చూసుకుని ఉంటే ఇన్ని కష్టాలుండేవి కాదని ఆయన తెగ బాధపడుతున్నారని సాయిరెడ్డి ఎద్దేవా చేశారు.

# వింత పెళ్లి పత్రికలు..

బళ్లారి : వెడ్డింగ్ కార్డులు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. పెళ్లి ఆహ్వానాలు ట్రెండ్ మార్చుతున్నాయి. లోక్‌సభ ఎన్నికల వేళ నరేంద్ర మోడీ మళ్లీ ప్రధాని కావాలని ఆకాంక్షిస్తూ ప్రింట్ వేయించిన పెళ్లి పత్రికలు వైరల్ గా మారాయి. మొన్నటికి మొన్న ఓటర్ ఐడీ తరహాలో ముద్రించిన మ్యారేజ్ ఇన్విటేషన్లు ఆసక్తి కలిగించాయి. తాజాగా తన పెళ్లికి రావాలంటూ ఓ బాటనీ లెక్చరర్ పంచిన వివాహ ఆహ్వాన పత్రికలు చర్చానీయాంశంగా మారాయి. కర్ణాటకలోని బళ్లారికి చెందిన సాయి సందీప్ స్థానికంగా ఓ కాలేజీలో బాటనీ లెక్చరర్ గా పనిచేస్తున్నారు. అదే కాలేజీలో పనిచేస్తున్న మరో లెక్చరర్ తేజస్వినితో పెళ్లి కుదిరింది. అయితే మే 9వ తేదీన జరగనున్న తమ పెళ్లికి వెడ్డింగ్ కార్డు వినూత్నంగా ఉండాలనే ఆలోచనతో ఆయనకు ఓ ఐడియా తట్టింది. అసలే ఎండాకాలం కావడంతో బంధువులకు తామిచ్చే పెళ్లి పత్రిక ఉపయోగపడాలని భావించాడు. అలా వాటర్ మెలన్స్ మీద వివాహానికి సంబంధించిన వివరాలు ముద్రించిన స్టిక్కర్ అతికించి బంధుమిత్రులకు పంపిణీ చేస్తున్నారు. పెళ్లి కోసం 1000 కుటుంబాలకు ఆహ్వాన పత్రికలు అందించాలి. అలా రోజుకు 100 కుటుంబాల చొప్పున వివాహ పత్రికలు ఇవ్వడానికి సిద్ధమయ్యారు.




అయితే పుచ్చకాయలను రోజుకు 100 చొప్పున కొనుగోలు చేస్తూ బంధుమిత్రులకు పంపిణీ చేస్తున్నారు. అదలావుంటే తమ ప్రయత్నాన్ని అందరూ మెచ్చుకుంటున్నారని సాయి సందీప్ హర్షం వ్యక్తం చేశారు. ఎంత ఖరీదైన పెళ్లి పత్రిక ఇచ్చినప్పటికీ ఇలా చూసి అలా పడేస్తారని.. అదే తామిచ్చిన వాటర్ మెలన్ తిని పెళ్లిరోజు కచ్చితంగా గుర్తుపెట్టుకుంటారని చెబుతున్నారు.

# భలే హిట్టు కొట్టావు రాఘవ...

## చిత్రభాను

ప్రముఖ కొరియోగ్రాఫర్ లార్సెన్ రాఘవ నిర్మించి, దర్శకత్వం వహించిన కాంచన 3 చిత్రం ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్‌ను కుమ్మేస్తున్నది. ఆదివారం నాటికి ఈ చిత్రం రూ.100 కోట్ల నికర వసూళ్లను సాధించింది. లారెన్స్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా కాంచన 3 నిలిచింది. ఈ సినిమా సక్సెస్‌ఫుల్‌గా దూసుకెళ్తున్న నేపథ్యంలో హీరో లారెన్స్‌ను, హీరోయిన్ వేదికపై సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రశంసల వర్షం కురిపించారు. వివరాల్లోకి వెళితే.. రెండో వారాంతంలోనూ నిలకడగా కాంచన 3 తమిళనాడులో కాంచన చిత్రం భారీ వసూళ్లను సాధించింది. అవెంజర్స్: ఎండ్‌గేమ్ సినిమా ధాటిని తట్టుకొని నిలకడగా కలెక్షన్లు రాబట్టింది. రెండో వారాంతంలో ఈ చిత్రం రూ.8.8 కోట్లు వసూలు చేయడం గమనార్హం. ఇప్పటికే ఈ చిత్రం లాభాల్లోకి చేరుకొందని ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా కాంచన 3 దుమారం తెలుగు రాష్ట్రాల్లో కాంచన 3 చిత్రం భారీ వసూళ్లను రాబట్టింది. జెర్సీ, అవెంజర్స్ చిత్రాలను తట్టుకొని థియేటర్లలో నిలబడింది. రెండో వారాంతానికి ఈ చిత్రం రూ.20 కోట్లకుపైగా వసూళ్లను నమోదు చసింది. 2019లో అతిపెద్ద విజయం సాధించిన సినిమాల్లో ఒకటిగా నిలిచింది. భేష్ రాఘవ.. రజనీకాంత్ ప్రశంస కాంచన 3 సినిమా బాక్సాఫీస్ వద్ద సత్తా సాధిస్తున్న నేపథ్యంలో సూపర్‌స్టార్ రజనీకాంత్‌ను లారెన్స్ రాఘవ, హీరోయిన్ వేదిక కలిశారు. ఈ సందర్భంగా సినిమా సాధించిన విజయంపై





ప్రశంసల వర్షం కురిపించారు. బ్రహ్మాండమైన సక్సెస్ సాధించావంటూ ఇద్దరిని అభినందించారని సినీ వర్గాలు వెల్లడించాయి. ముంబైలో రజనీకాంత్, లారెన్స్ ప్రస్తుతం సూపర్‌స్టార్ రజనీకాంత్, లారెన్స్ రాఘవ ముంబైలో అడ్డా పెట్టారు. రజనీ దర్బార్ షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. గత కొద్ది రోజులుగా జరుగుతున్న కీలక సన్నివేశాల చిత్రీకరణలో రజనీ, నయనతార, ప్రతీక్ బబ్బర్ పాల్గొంటున్నారు. అలాగే లారెన్స్ రాఘవ కాంచన సినిమా రీమేక్ లక్ష్మీబాంబ్ చిత్ర షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ చిత్రంలో అక్షయ్ కుమార్, అమితాబ్ బచ్చన్, కియారా అద్వానీ తదితరులు నటిస్తున్నారు.



# యాక్షన్‌కు సిద్ధం!




కెరీర్ ఆరంభంలో కొన్ని అపజయాలు పలకరించినప్పటికీ అవకాశాలపరంగా మాత్రం ఎప్పుడూ వెనకబడలేదు కన్నడ సోయగం పూజాహెగ్డే. ప్రస్తుతం ఆమె వరుస ఆఫర్లతో దూసుకుపోతున్నది. తెలుగు చిత్రసీమతో పాటు బాలీవుడ్‌లో భారీ చిత్రాల్లో నటిస్తున్నది. వెండితెరపై అందాలతారగానే ముద్రపడ్డ ఈ సొగసరి ఓ బాలీవుడ్ చిత్రంలో తొలిసారిగా పోరాట ఘట్టాల్లో నటించబోతున్నదట. వివరాల్లోకి వెళితే..దర్శకనిర్మాత సాజిద్ నదియావాలా సంస్థలో పూజాహెగ్డే మూడుచిత్రాలను అంగీకరించింది. అందులో ఒకదానిని హాలీవుడ్ చిత్రం లారాక్రాఫ్ట్ టాంబ్‌రైడర్ స్ఫూర్తితో తెరకెక్కించబోతున్నారట. ఈ సినిమాలో పూజాహెగ్డే పూర్తిస్థాయి యాక్షన్ కథానాయికగా దర్శనమివ్వబోతున్నదని తెలిపింది. లారాక్రాఫ్ట్ టాంబ్‌రైడర్‌లో ఏంజిలినా జోలీ పాత్ర ఎంత పాపులర్ అయిందో అందరికి తెలిసిందే. అలాంటి పవర్‌ఫుల్ యాక్షన్ ఘట్టాలతో పూజాహెగ్డే పాత్రను డిజైన్ చేశాం. తప్పకుండా ఆమె కెరీర్‌లో విభిన్న చిత్రమవుతుంది అని చిత్రబృందం ప్రకటించింది. త్వరలో ఈ చిత్రం సెట్స్‌మీదకు వెళ్లనుందని సమాచారం. ఇదిలావుండగా ప్రస్తుతం పూజాహెగ్డే తెలుగులో మహేష్‌బాబు సరసన మహర్షి చిత్రంలో నటిస్తున్నది. హిందీలో హౌస్‌ఫుల్-4 చిత్రంలో ఓ కథానాయికగా నటిస్తున్నది.

# ఎన్.జి.కెతో నా కల నెరవేరింది!

ఎన్.జి.కె రాజకీయ డ్రామా, థ్రిల్లర్ చిత్రమే కాదు..ఈ కథలో మరో తెలియని కోణం ఉంటుంది. 2000 సంవత్సరం తర్వాత రాజకీయ సంఘటనల్ని పరిశీలించి దర్శకుడు శ్రీరాఘవ ఈ చిత్రాన్ని రూపొందించారు అన్నారు సూర్య. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం ఎన్.జి.కె (నంద గోపాలకృష్ణ). శ్రీరాఘవ దర్శకుడు. ఎస్.ఆర్.ప్రకాష్‌బాబు, ఎస్.ఆర్.ప్రభు నిర్మాతలు. ఈ నెల 31న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులముందుకురానుంది. ఈ చిత్ర ఆడియో, ట్రైలర్ విడుదల కార్యక్రమం సోమవారం చెన్నైలో జరిగింది. ఈ సందర్భంగా సూర్య మాట్లాడుతూ నాతో సినిమా చేయాలని శ్రీరాఘవను 2002లో అడిగాను. ఇన్నేళ్ల తర్వాత ఆయనతో సినిమా చేయడంతో నా కల నిజమైందనే భావన కలుగుతున్నది. వృత్తిపట్ల అంకితభావంతో పనిచేసే దర్శకుల్లో శ్రీరాఘవ ఒకరు. ఆయనతో మరో సినిమా చేయాలని కోరుకుంటున్నా. యువన్‌శంకర్‌రాజా ఈ సినిమాకు అద్భుతమైన సంగీతాన్నందించాడు. సాయిపల్లవి తన పాత్రను సవాలుగా తీసుకుంది



అన్నారు. నేను చేసిన సినిమాల్లో సంక్లిష్టమైన స్క్రిప్ట్ ఇది. ఈ కథకు సూర్య చక్కగా సరిపోయారు. తన పాత్రలో ఒదిగిపోయి అద్భుతమైన నటనను కనబరిచారు అని దర్శకుడు శ్రీరాఘవ చెప్పారు.

# నా అభిమానని తెలిసి సర్‌ప్రైజయ్యా: బన్నీ

స్టైల్ విషయంలో అల్లు అర్జున్‌ను మించిన నటుడు టాలీవుడ్‌లో మరొకరు లేరనే చెప్పాలి. అందుకే అభిమానులు ఆయన్ను స్టైలిష్ స్టార్ అని పిలుస్తుంటారు. అలాంటి ఆయన్నే మరో నటుడు తన స్టైల్‌తో షాకయ్యేలా చేశాడు. అతనే బాలీవుడ్ నటుడు సిద్ధాంత్ చతుర్వేది. 'గల్లీ బాయ్' చిత్రంలో షేర్ పాత్రలో నటించిన సిద్ధాంత్‌కు దేశవ్యాప్తంగా విపరీతమైన పాపులారిటీ వచ్చింది. ఇటీవల సిద్ధాంత్ హైదరాబాద్‌కు వచ్చినప్పుడు తనకు అల్లు అర్జున్ అంటే ఇష్టమని, ఆయన్ను ఒక్కసారైనా కలవాలనుకుంటున్నానని అన్నారు.



దీని గురించి తాజాగా అల్లు అర్జున్ ఓ మీడియా ద్వారా స్పందిస్తూ.. 'సిద్ధాంత్ నా ఫ్యాన్ అని తెలిసి సర్‌ప్రైజ్ అయ్యా. ఎందుకంటే 'గల్లీ బాయ్'లో నాకు సిద్ధాంత్ నటన చాలా నచ్చింది. చెప్పాలంటే తొలి సినిమాతోనే తన స్టైల్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్న వ్యక్తిని నేనెప్పుడూ చూడలేదు. ముమ్ముందు అతను చేయబోయే సినిమాలు మంచి విజయాలు అందుకోవాలని ఆశిస్తున్నను. త్వరలో అతన్ని కలుస్తాను' అని తెలిపారు.

అనంతరం త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో చేస్తున్న సినిమా గురించి మాట్లాడుతూ.. 'సినిమా ఎంతో వినోదాత్మకంగా ఉంటుందని మాత్రం చెప్పగలను. సినిమా విడుదలయ్యాక మీకు మరిన్ని విషయాలు తెలుస్తాయి. ఇప్పుడే ఆ రహస్యాన్ని చెప్పేస్తే ఇక ముమ్ముందు చెప్పడానికి సర్‌ప్రైజ్ అంశాలు ఏమీ ఉండవు. ఇక సినిమాలో టబు ఓ కీలక పాత్ర పోషిస్తున్నారని వార్తలు వస్తున్నాయి.

అది ఇంకా చర్చల్లోనే ఉంది. ఏదీ ఫైనలైజ్ అవ్వలేదు. కాబట్టి ఇప్పుడే నేనేమీ చెప్పలేను. టబు నటనంటే నాకు చాలా ఇష్టం' అని చెప్పుకొచ్చారు బన్నీ.

# ఏటికె సేవలు హర్షణీయం

## ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప



విజయనగరంః ఏ.టి.కె. స్వచ్ఛంద పేవా సంస్థ చేస్తున్న సేవలు ఎందరికో స్ఫూర్తిదాయకమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, హోం మంత్రి చినరాజప్ప అభినందించారు. బుధవారం బాబా మెటలో హజతర్ ఖాదర్ వలి దర్గా, దర్బార్ దర్శనార్థం వచ్చిన బాబా వారి ప్రియశిష్యులు సూఫీ మహాత్మ అతావుల్లా షరీఫ్షా ఖాదరీ బాబా వారిని దర్శనం చేసుకుని ఆశీసులు తీసుకున్నారు. అనంతం స్థానిక బాబా మెట్టలో 15 ఏళ్ళుగా వివిధ సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువైన ఏ.టి.కె. సంస్థ కార్యక్రమాలను చూసి అక్కడ టెర్రాకోట్ (మట్టితో తయారు చేసిన వస్తుసముదాయాన్ని) చూసి ఆశ్చర్యపోయారు. అక్కడ ఉన్న వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. వృద్ధులను ఆదుకోవడమంటే మాధవసేవ చేయడమని వ్యాఖ్యానించారు. సంస్థ అధ్యక్షులు డాక్టర్ ఖలీల్ బాబు సేవాతత్పరత నేటి యువతకు ఆదర్శప్రాయమన్నారు. ఒకవైపు ఆధ్యాత్మిక కార్యక్రమాలు, వేరొకవైపు సేవా కార్యక్రమాలతో నిరంతరం ప్రజాశ్రేయస్సే ఊపిరిగా ముందుకు నడవడం ముదావహమని కొనియాడారు.

### అభివృద్ధికే ప్రజలు పట్టంకడతారు
### కేంద్రానిది ద్వంద నీతి

కేంద్రానిది ద్వంద నీతి అని... ఎన్నికల ఫలితాలు రానంత వరకు ప్రభుత్వ పాలన కుంటుపడకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నీటి సమస్యలపై సమీక్షలు చేస్తుంటే ఆక్షేపించడం తగదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మరియు హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. బుధవారం స్థానిక బాబామెట్టలోని హజరత్ ఖాదర్ వలి బాబా (ర.అ) వారి దర్గా, దర్బార్ సందర్శించారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో ఆయన మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితిలో రాష్ట్రంలో నీటి ఎద్దడి ఉందని... మరో వైపు తుఫాను ముంచుకువస్తున్నాదని ఈ దశలో అనుభవమున్న నేతగా కూడా ముఖ్యమంత్రి ప్రజల శ్రేయసుకోసం అధికారులతో సమీక్షలు చేస్తున్నారని వివరించారు. కాగా ఎన్నికల ఫలితాలు కూడా తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా వస్తాయని, అభివృద్ధికి ప్రజలు పట్టం కడతారని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 120 సీట్లు గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఉన్నత అధికారలు చిత్తశుద్ధితో పనిచేస్తుంటే ప్రధాన మోడీతో పాటు జగన్ లాంటి వ్యక్తులు కుట్ర పన్ని వారిని బదిలీ చేయించడం చూస్తే వారి ప్రమేయం బిజెపికి అనుకూలమే అని స్పష్టమౌతోందని అన్నారు. విజయసాయి రెడ్డి లాంటి ఆడిటర్ మాటలు చూస్తే నేర చరితగల వారికే కేంద్రం మద్ధతు ఇస్తున్నాదని అర్థమౌతున్నాదని విచారం వ్యక్తం చేశారు. ఆడిటర్గా పనికిరాని వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్న విజయసాయి రెడ్డి 15 కేసులున్న నేర చరిత గల జగన్ ఎంఎల్ఏలను తెలుగుదేశం పార్టీ మభ్యపెడుతున్నాదని అనడం విడ్డూరంగా ఉందన్నారు. మమతా బెనర్జీ పార్టీకి చెందిన 40 మంది ఎంఎల్ఏలు నాకు అనుకూలమని సాక్షాత్తు ప్రధాని మోడీ చెప్పడం జరిగిందని అంతమాత్రం చేత వారంతా బిజెపితో కలిసిపోతారా? అని ప్రశ్నించారు. అక్కడ కూడా మమతా బెనర్జీ విజయం సాధించి పాలనలోకి వస్తుందని అన్నారు. కాగా రాబోవు తుఫాను ఎదుర్కొనేందుకు అధికార యంత్రాన్ని సిద్ధం చేయడం జరిగిందని అయినా అంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు.

# కార్మిక సంక్షేమానికి వైఎస్సార్సీపీ కట్టుబడి ఉంటుంది



విశాఖ సిటీః వైఎస్ఆర్ సీపీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం పార్టీ నగర కార్యాలయంలో మేడే వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు కలిదిండి బదరీనాథ్, ముఖ్య అతిథిగా పార్టీ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొని అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ముందునుంచి కార్మికుల పక్షాన నిలబడి అనేక పోరాటాలు జరిపి విజయం సాధించినట్లు తెలిపారు.

తమ పార్టీ అధికారంలోకి వస్తే కార్మిక సంక్షేమానికి కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు.

వైఎస్సార్ సీపీ నాయకుడు అవంతి శ్రీనివాస్, ద్రోణంరాజు శ్రీనివాస్, తిప్పల నాగిరెడ్డి, మళ్ల విజయప్రసాద్, అక్కరమాని విజయనిర్మల, కోలా గురువులు, సత్తి రామకృష్ణా రెడ్డి, రవిరెడ్డి, కొయ్య ప్రసాదరెడ్డి, పీలా ఉషారాణి, పిహెచ్ షరీఫ్, వామలరావు, శ్రీనివాసరెడ్డి, కొండా రాజీవ్ గాంధీ, బోని శివరామకృష్ణ, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణా శిబిరాలను సద్వినియోగపరచుకోవాలి

## ఆర్.ఐ వెల్ఫేర్ బి.స్వర్ణలత



విశాఖ సిటీః వేసవి శిక్షణా శిబిరంలో పాల్గొన్న పిల్లలంతా ప్రతి అంశంపై అవగాహన ఏర్పాటు చేసుకోవాలన్నారు. సూర్యాభాగ్ దరి పోలీస్ రిజర్వ్ బ్యారెక్స్ క్వార్టర్స్ లైన్లో గల పబ్లిక్ & పోలీస్ అసోసియేషన్ ఫర్ స్ట్రీట్ చిల్డ్రన్ పాపాహోం ప్రాంగణంలో వేసవి శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నగర పోలీస్ శాఖకు చెందిన ఆర్.ఐ వెల్ఫేర్ బి.స్వర్ణలత జ్యోతిని వెలిగించి ప్రారంభించారు.

అనంతరం ఆమె పాపాహోం బాలబాలికలనుద్దేశించి ప్రసంగిస్తూ వేసవి శిక్షణా శిబిరాల ద్వారా మనోవికాసం కలగడమే కాకుండా ప్రతి ఒక్కరికి ప్రతిభ కలుగుతుందని తెలిపారు. పాపాహోం బాలబాలికల కోసం వేసవి శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేసిన కార్యవర్గ సభ్యులు ప్రసంశించారు.

ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన వైజాగ్ ఫిలిమ్ సొసైటీ కార్యదర్శి నరవ ప్రకాశరావు మాట్లాడుతూ వేసవి శిక్షణా శిబిరంలో మీకు శిక్షణ ఇచ్చే ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతులను తీసుకురావాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. ప్రతి విద్యార్థి చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.

సంస్థ ఉపాధ్యక్షులు డి.సూర్యప్రకాశరావు దాతల సహకారంతో పాపాహోం చక్కగా నడుస్తుందన్నారు. కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు పాపాహోం నిర్వహిస్తున్న తీరును తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాపాహోం ఉపాధ్యక్షులు డి.సూర్యప్రకాశరావు, కార్యదర్శి పి.వెంకటేశ్వర రావు, కార్యవర్గ సభ్యులు ఆర్.సి.జైన్, వి. స్వరాజ్యలక్ష్మి, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం.వి. రాజశేఖర్, పాపాహోం సిబ్బంది, బాలలు, బాలికలు పాల్గొన్నారు.

# సెల్ టవర్స్ నిరంతరం పనిచేసేలా చూడండి

- టెలికమ్ ఆపరేటర్స్‌కు ఆదేశాలు
- జిల్లా కలక్టర్ కె.భాస్కర్



విశాఖపట్నం: ఈ నెల 2, 3 తేదీలలో ఫొని తుఫాన్ విశాఖకు దగ్గరగా రానున్నందున భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. కాబట్టి ఆ సమయంలో కమ్యూనికేషన్ వ్యవస్థను కాపాడుకోవడం ఎంతో ముఖ్యమని జిల్లా కలక్టర్ కె. భాస్కర్ తెలిపారు. బుధవారం ఉదయం కలక్టర్ తన ఛాంబర్లో టెలికమ్ ఆపరేటర్స్‌తో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విపత్తులు సంభ వించినపుడు కమ్యూనికేషన్ వ్యవస్థను నిలబెట్టగలిగితే సహాయక చర్యల ఏర్పాట్లు అన్ని సజావుగా కొన సాగించుకోవచ్చన్నారు. కావున జిల్లాలోని టెలికమ్ ఆపరేటర్స్ అంతా టవర్స్ సక్రమంగా పని చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ సరఫరా నిలిచిపోతే టవర్స్ ఫెయిల్ కాకుండా డీజిల్ జనరేటర్స్ సిద్ధంగా వుంచాలని, టెలికమ్ ఆపరేటర్స్ భీమిలి నుండి యలమంచిలి వరకు సెల్ టవర్స్ కు 24 గంటలూ పనిచేసేలా పవర్ బ్యాకప్ కోసం డీజిల్ జనరేటర్స్ ఏర్పాటు గావించాలన్నారు.

వాటివద్ద బాధ్యుడిగా ఒక సిబ్బందిని నియమించి వారి పేరు, మొబైల్ నెం. అందించాలన్నారు. అ వివరాలను తహశీల్దార్‌కు అందజేయడం జరుగుతుందన్నారు.

ఈ సమావేశంలో బిఎస్ ఎన్ ఎల్ డిఇ పివియు రామకృష్ణ, రిలయన్స్ (జియో) నుండి రమేష్, ఎయిర్ టెల్ నుండి ఎం రాజ శేఖర్ , (జోనల్ సర్వీస్ మేనేజర్), ఐడియా, -ఓడా ఫోన్ నుండి జి.రాజ శేఖర్, జోనల్ టెక్నికల్ మేనేజర్, కలక్టరేట్ పర్యవేక్షకులు రత్నం హాజరయ్యారు.

# నంద్యాల ఎంపీ ఎస్పీవై రెడ్డి కన్నుమూత



హైదరాబాద్: కర్నూలు జిల్లా నంద్యాల ఎంపీ, నంది గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ వ్యవస్థాపకులు ఎస్పీవై రెడ్డి (68) కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. హృద్రోగ, కిడ్నీ సంబంధమైన సమస్యలతో ఏప్రిల్ 3న ఆస్పత్రిలో చేరిన ఆయన ఆరోగ్యం మరింత విషమించడంతో మంగళవారం రాత్రి కన్నుమూశారు.

ప్రస్తుతం ఎంపీగా ఉన్న ఎస్పీవై రెడ్డి ఇటీవల జరిగిన ఎన్నికల్లో జనసేన పార్టీ నుంచి నంద్యాల ఎంపీ అభ్యర్థిగా పోటీచేసిన విషయం తెలిసిందే. ఎన్నికల ప్రచారం సమయంలోనే ఆయన ఆరోగ్యం దెబ్బతినడంతో కుటుంబ సభ్యులు బంజారాహిల్స్‌లోని కేర్ ఆస్పత్రిలో చేర్పించారు.

అప్పట్నుంచి చికిత్స పొందుతున్న ఎస్పీవై రెడ్డి బుధవారం ప్రాణాలు విడిచారు.

### 1977లో ఉద్యోగానికి రాజీనామా చేసి వ్యాపారంలోకి..

ఎస్పీవై రెడ్డి కడప జిల్లా అంకాలమ్మగూడూరు గ్రామంలో జూన్ 4, 1950న జన్మించారు. ఎన్ఐటీ వరంగల్ నుంచి మెకానికల్ ఇంజినీరింగ్‌లో పట్టా పొందారు.
ముంబయిలోని బాబా అటమిక్ రీసెర్చ్ సెంటర్‌లో సైంటిఫిక్ అధికారిగా చేరారు. ఆ తర్వాత 1977 ఆ ఉద్యోగానికి ఎస్పీవై రెడ్డి రాజీనామా చేశారు.



# ఇంటర్ గందరగోళం నన్ను కలిచివేసింది

## విపక్షాలు దుమ్మెత్తిపోస్తున్నాయి: కేటీఆర్

హైదరాబాద్: గ్లోబరీనా సంస్థతో తనకు ఎలాంటి సంబంధం లేదని తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మరోసారి స్పష్టంచేశారు. ఇంటర్ విద్యార్థుల జీవితాలతో విపక్షాలు చెలగాటమాడుతున్నాయని విమర్శించారు. రాష్ట్రం పచ్చగా ఉంటే విపక్షాల కళ్లు ఎర్రబడుతున్నాయన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం నిర్వహించిన మే డే వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు.

ఇంటర్ ఫలితాల్లో తలెత్తిన గందరగోళం తనను కూడా కలచివేసిందని కేటీఆర్ అన్నారు. ఇంటర్ విద్యార్థులెవరూ తొందరపడి ప్రాణాలు తీసుకోవద్దని సూచించారు. ఐటీ శాఖకు, ఇంటర్మీడియట్ బోర్డుకు సంబంధం ఉండదని తెలిపారు. ఇంటర్ ఫలితాల విషయంలో విపక్షాలు చిల్లర రాజకీయం చేస్తున్నాయన్నారు. రూ.4 కోట్ల టెండర్‌కు రూ.10వేల కోట్లు ఎవరైనా లంచంగా ఇస్తారా? అని ప్రశ్నించారు.

# రక్తనమూనా నుంచి కంటి సమస్యలు గుర్తించే సాఫ్ట్‌వేర్

## గీతం పరిశోధకురాలికి డాక్టరేట్



సాగర్‌నగర్ః కంటిలోని రెటీనాలో ఉండే సమస్యలను గుర్తించడానికి ప్రస్తుతం నేత్ర వైద్యులు ఉపయోగిస్తున్న ఐరిస్ స్కానేర్, డిజిటెక్ టెక్నాలజీ స్థానంలో మరింత సమర్థంగా నేత్ర సమస్యలు తెలుసుకోవడానికి ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించి నట్లు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇసిఇ విభాగం పరిశోధకరాలు బి.సరిత తెలిపారు.“న్యూ ఎనాలసిస్ ఫర్ ఐడింటిఫికేషన్ ఆఫ్ ఐ డిసీజస్ ఫ్రమ్ దా బ్లడ్ శాంపిల్ వేల్యూస్ ” పేరిట డాక్టర్ వి.మల్లేశ్వరావు పర్యవేక్షణలో తన పరిశోధనలు విజయవంతం అయినట్లు పేర్కొన్నారు. మధుమేహ వ్యాధీ ఉన్నవారిలో రక్త నమూనాలు, కంటిలోని రెటీనా చిత్రాలను సాఫ్ట్‌వేర్‌లో విశ్లేషించడం ద్వారా కంటి సమస్యలు ఖచ్చితమైన సమాచారంతో తెలియజేయడం సాధ్యపడుతోందన్నారు. కాగా ఈ పరిశోధనకు గాను బి.సరితకు గీతం విశ్వవిద్యాలయం పి.హెచ్.డి అవార్డును ప్రకటించింది.

# తుఫానును ఎదుర్కొనేందకు ముందుజాగ్రత్త చర్యగా సిద్ధపరుస్తున్న ఎన్‌డిఆర్ఎఫ్ బృందం










Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 Phone : 2564353, Fax : 0891-2569004 e-mail: vijayabhanudaily@gmail.com